ఫిబ్రవరి - 2018

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక


ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-



చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లౌపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416



బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 05 |
| క్రైస్తవులు భయపడతగునా | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 06 |
| అబీగయీలు | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| సాక్ష్యము | మందుల జాకబ్, ఊటుకూరు | 12 |
| మదర్‌తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 14 |
| ఆచార్య ఆరార్కే మూర్తి | సాక్ష్యము | 16 |
| బైబిలు కథలు-మోషే మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 18 |
| బైబిల్‌లోని పేర్లు అప్పుడు-ఇప్పుడు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 23 |



INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున వందనములు.

పరిశుద్ధత మాస పత్రిక ప్రారంభించినప్పటి నుండి నేటి వరకు పాఠకులు చూపిస్తున్న అభిమానము, వారి ప్రార్థనలు మాకు ఎంతో బలాన్ని ఇస్తున్నాయి. ఈ రోజుల్లో పత్రిక రన్ చేయటం కత్తి మీద సాము లాంటిది అయినప్పటికీ, ఎంతటి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, పాఠకులను నిరుత్సాహపరచటానికి మాకు మనసు రాక ఎలాగోలా ప్రతి నెలా పత్రికను విడుదల చేస్తున్నాము. ఎప్పటికప్పుడు ప్రతి నెలా మేము పత్రిక విడుదల కొరకు ప్రభువు వైపే చూస్తున్నాము. అయితే చాలామంది పాఠకులు పత్రికను చాలాకాలంగా ఉచితంగానే పొందుతున్నారు. పత్రిక కావాలని చాలామంది ఉత్తరాల ద్వారా, ఫోన్ ద్వారా అడుగుతూనే ఉన్నారు. పత్రికను పొందే ప్రతి ఒక్కరూ సంవత్సర చందా రూ. 200/- లు పంపడం ద్వారా మేము అనేకమందికి పంపగలము. పాఠకులు దయతో అర్థంచేసుకోగలరని ఆశిస్తున్నాము. పాఠకులకు మరొక మనవి. పత్రికలో మేము ప్రచురిస్తున్న శీర్షికల గురించి మీ స్పందన కోరుతున్నాము. ఎందుకంటే మీ స్పందన ద్వారా మీ అభిరుచులకు తగిన ప్రసంగాలు, సీరియల్స్, ఇంకా మీకు నచ్చే ఆర్టికల్స్ ప్రచురిస్తాము. అలాగే బైబిల్ క్విజ్‌లో పాల్గొనటం ద్వారా మీరు బైబిల్ జ్ఞానం సంపాదించుకోగలరు. ఏది ఏమైనప్పటికీ "పరిశుద్ధత" మాస పత్రిక మీ ఆధ్యాత్మిక జీవితానికి ఎంతో ఉపయోగపడాలని మేము చాలా కృషి చేస్తున్నాము కాబట్టి, మీ యొక్క సహాయ సహకారాలను కోరుతున్నాము. ప్రభువు మిమ్ములను, మీ కుటుంబాలను దీవించును గాక!

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరుచున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్!

–ఎడిటర్

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

4

**(అపోస్తలుడు మూడవభాగం)**

**– కొడవటికంటి**

పౌలు ప్రశాంతంగా తన వైపు చూశాడు ఆయన ముఖము ఇప్పుడు కళకళలాడుతుంది. మొదటిదిగా ప్రభువు వారు వెళ్ళవలసిన ప్రదేశము తెలిపినందుకు, రెండవది ఆ సంగతి తన ద్వారా తెలియపరచినందుకు. ఇప్పుడు తను ప్రభువులో ఎంతో ఎదిగినట్లుగా అనిపించింది. ఇప్పుడు ప్రభువు తనను గుర్తించినట్లుగా అనిపించింది. ముసియ ఇంకా నాలుగు రోజులు పైగా ప్రయాణం. అయినా రహదారులు చాలా విశాలంగాను రెండు వైపులా చెట్లు నాటబడియున్నందున ఎండ అంతగా బాధించలేదు. దారి పొడవున భోజనశాలలు ఉన్నాయి. ఈ ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా సాగింది.

లూకా ప్రక్కనే కూర్చున్నాడు. ఈ ప్రాంతముల పురాతన చరిత్ర బాగా తెలిసిన వాడు. వినేవాళ్ళుంటే ఎంతసేపైనా అలసిపోకుండా మాట్లాడుతాడు. ప్రయాణీకులకు త్రోయలో చాలా చక్కని వసతులు ఉన్నాయి. ఆసియ నుండి రోమా వెళ్ళే దారిలో ఉన్నందున ఆసియా ఖండమునకు పడమర యూరపు ఖండానికి తూర్పున ఉంది. మధ్యలో అగాగయిన్ సముద్రం ఉంది. ఈ సముద్రంలో వందకు పైగా ద్వీపాలున్నాయి. ఓడరేవు ప్రక్కనే ఉన్న రెండంతస్తుల మిద్దెపై లూకాతో కూర్చున్నాడు. ఆ సాయంకాలం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది. పౌలు, సీలలు పట్టణంలోకి వెళ్ళారు.

లూకా దగ్గరగా జరిగి “ఈ త్రోయ చరిత్ర చాలా ఆసక్తికరంగా ఉంటుంది” అన్నాడు. తిమోతి ఇంకా దగ్గరగా జరిగి లూకా వైపు చూశాడు.

“ఈ సముద్రానికి పది పన్నెండు మైళ్ళదూరంలో పూర్వం ఒక పట్టణముండేది. దాని పేరు త్రోయ. అక్కడ చాలా యుద్ధాలు జరిగి చివరికి నాశనమైపోయింది. అయినా అక్కడి చరిత్ర మాత్రం మానవ మదిలో నుండి మాసిపోలేదు. ఇంకా ఎన్నివేల సంవత్సరాలైనా మాసిపోదు. ఈ పట్టణాన్ని డార్డానస్ అనే వీరుడు స్థాపించాడు. అతను రాజైన తర్వాత దీనికి డార్డాయిస్ అనే పేరు పెట్టాడు. తదనంతరం అతని మనుమడైన ట్రోస్ దీనికి త్రోయ అని పేరు పెట్టాడు. అతని కుమారుడు రాజైన తర్వాత దీనికి తన పేరు ఇల్లస్ అయినందున ఇల్లీయమ్ అని పేరు పెట్టాడు. ఆ విధంగా పేర్లు మార్చబడిన త్రోయ ఇప్పుడు ఈ పట్టణమును మహా అలగ్జాండరు యొక్క సేనాధిపతులలో ఒకడు ఇప్పటికి 300 సంవత్సరాల క్రితం దీనిని కట్టించి అలక్సంద్రియ అని పేరు పెట్టాడు . ఈజిప్టు దేశంలో ఒక అలక్సంద్రియ నగరము ఉన్నందున కాలక్రమేణ ఈ పట్టణము అలక్సంద్రియ పేరు మార్చుకొని త్రోయగా మిగిలిపోయింది.

మహా అలగ్జాండర్ తన రాజధానియైన ఫిలిప్పీ నుండి ప్రపంచాన్ని జయించటానికి ఇక్కడ సముద్రంలోని వందలాది ద్వీపాల ద్వారా ప్రయాణించి ఆసియాలో అడుగుపెట్టాడు” అని ముగించాడు.

లూకాతో ఉన్నంతసేపు మిగిలిన విషయాలన్నీ మరిచిపోయేవాడు తిమోతి. ఒకరోజు సాయంకాలం సముద్రపు ఒడ్డున లూకాతో నడుస్తుంటే ఒకచోట ఆగి “ప్రభువు కూడా గలలియ సముద్రము ప్రక్కన చాలాసార్లు నడిచేవాడు కదా!” అన్నాడు.

తిమోతి ఆలోచిస్తూ లూకా ముఖంలోకి చూసి ‘‘అయితే మీరు ఇప్పటిదాకా ఆ విషయం ఆలోచిస్తున్నారా?” అని అడిగాడు. “ఇప్పుడే కాదు నేను ఎప్పుడూ ఆ విషయాన్ని ఆలోచిస్తుంటాను. ప్రభువు కథ రాయాలి, యెరూషలేము వెళ్లి తల్లి మరియమ్మను కలిసికొని

విషయాలు తెలుసుకోవాలి, యోహానుగారు మొదట బాప్తిస్మమిచ్చే యోహానుగారి శిష్యుడుగా ఉండి ఆయన సలహా మేరకు ప్రభువు శిష్యుడైనాడు. ఆయన ద్వారా కొన్ని విషయాలు తెలుసుకోవాలి. మనయేసుగారి ద్వారా హేరోదు విషయాలు తెలుసుకోవాలి. ఇంకా యేసుప్రభువు చరిత్ర మొదటి నుండి తరచి పరిష్కారంగా తెలుసుకొని వ్రాయాలి" అని చెప్పాడు లూకా.

"నిజంగా ఈ ఆలోచన చాలా గొప్పది" అని "అలాగే పౌలుగారి చరిత్ర కూడా వ్రాయాలి" అన్నాడు తిమోతి. లూకా కొంచెంసేపు మౌనంగా ఉండి తర్వాత లేచి నిల్చుని "పౌలుగారి చరిత్రా?" అని రెండడుగులు నడచి "పౌలుగారి చరిత్ర అంటే పరిశుద్ధాత్ముడు సంఘమును నడిపే చరిత్ర" అని బయలుదేరాడు.

తిమోతి ఆలోచనలో పడ్డాడు. ఎక్కడి పౌలుగారు? ఎవరు ఈ లూకాగారు? లుస్త్ర ఎక్కడ? తన తండ్రి చనిపోయిన తర్వాత తన నోరు పోయింది అనుకున్నాడు. ఔను, తల్లి చనిపోతే కళ్ళు పోయినట్లు, తండ్రి చనిపోతే నోరు పడిపోయినట్లు అని తన స్నేహితుడు ఒకసారి తనతో అన్నాడు. పాపం ఆ స్నేహితుడు కూడ చనిపోయాడు. ఇప్పుడు తన నోరు తెరిస్తే పౌలుగారి భావనలు, ఆయన ఉద్దేశాలు నా నోటినుండి వెలువడుతున్నాయేమిటి అనుకున్నాడు. నిజానికి తన సొంత కుమారునివలె చూచుకుంటున్నాడు. మాటిమాటికి ప్రయాణంలో తనను పలకరిస్తున్నాడు.

గబగబ నడచి లూకాని కలుసుకున్నాడు. ఎప్పుడూ మాట్లాడుతూ వుండే లూకా మౌనంగా నడుస్తున్నాడు. దగ్గరగా వచ్చిన తిమోతిని చూసి నవ్వాడు. బసకు వచ్చేటప్పటికి ప్రొద్దువాలింది. పౌలు, సీలలు ఏదో మాట్లాడుకుంటున్నారు. ఇంకొక క్రొత్త వ్యక్తి కూడా వారితో ఉన్నాడు. సీల లూకాని చూస్తూ "హేరు, తార్సు విశ్వాసి, రేపు హీరు ఇంటివద్ద ప్రార్థన" అని చెప్పాడు.

ఆ రాత్రి భోజనాలైన తర్వాత విశ్రమించారు. నిద్రలేచిన తర్వాత పౌలు "తిమోతి" అని పిలిచాడు. తిమోతి పౌలు వైపు చూశాడు. "మరలా సముద్రయానం" అన్నాడు. పౌలు దగ్గరగా రమ్మని సైగ చేస్తే వచ్చి ప్రక్కన కూర్చున్నాడు.

"రాత్రి దర్శనంలో మాసిదోనియ వాసి నా యొద్దకు వచ్చి మాసిదోనియాకు వచ్చి ప్రభువు రక్షణ సువార్తను ప్రకటించమని అడుగుచున్నాడు" అని చెప్పాడు పౌలు.

ఇక్కడ నుండి తిరుగు ప్రయాణం ఫెర్గె మీదుగా కుప్రకు అని అంతవరకు అనుకుంటుండగా తెల్లవారేటప్పటికి తమ ప్రయాణం వేరొక దిక్కునకు మార్చబడటం హృదయంలో ఏదో నీరసం ఆవహించినట్లు అనిపించినా కొంతసేపట్లోనే ఆ భావన మారిపోయింది. తాము తమ ఇష్టాన్ని నెరవేర్చుకోవడానికి కాదు కాని దేవుని పరిశుద్ధాత్మ నడిపింపునకు లోబడి ప్రయాణం చేయవలసి ఉంది.

ఎవరైనా ప్రయాణం ప్రారంభించే ముందే ఎక్కడికి వెళ్లవలసింది ఎంతకాలం అక్కడ గడపవలసింది, ఎప్పుడు తిరిగి స్వస్థలమునకు మరలవలసింది నిర్ధిష్టంగా నిర్ణయించుకుంటారు. ఇక్కడ ఇప్పుడు ఇంతమందిని నడిపిస్తున్నది తమకు కనిపించని ఆత్మ అదే పరిశుద్ధాత్మ దేవుడు అని ఆలోచిస్తూ సామాను సర్దనారంభించాడు తిమోతి.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా పంపవలసిన బ్యాంక్ అకౌంట్ వివరాలు**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |

మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# దేవుడు-సిరి

మనం ప్రేమించేవాళ్ళు మనకంటే బాగుండాలని, మనకంటే అందంగా ఉండాలని, బలంగా ఉండాలని, మనకంటే అన్నిటిలో ఎక్కువగా వాళ్ళని దేవుడు చూసినప్పుడే మనకు సంతోషం. ఈ భావన మనకు మన లోపల ఉన్న ప్రేమను బయటకు కనపరుస్తుంది. ఇందులో మాటలకు పనిలేదు. కేవలం చేతలలో మనం కనపరచి నపుడే మనకు నిజమైన సంతృప్తి కలుగుతుంది. అసలు మన ప్రేమను చేతలలో చూపిన తర్వాత మనకు హృదయంలో తృప్తి కలుగుతుంది.

యేసుని ప్రేమించే వాళ్ళు ఈ లోకములో ఆయనను అన్ని విషయాలలో ఎక్కువగా చూస్తారు. మనకు విశ్వాసము ఉంటే ఉండవచ్చును, కాని ప్రేమతో కూడిన విశ్వాసమే ఫలవంతమవుతుంది. యేసును ప్రేమిస్తే ఆయన బిడ్డలను (యధార్థమైన వాక్యోపదేశకులను, ఆయన సంఘాన్ని) ప్రేమిస్తాము. ఇది ఆజ్ఞకు బద్ధులమై నెరవేర్చే క్రియ కాదు గాని, హృదయంలో నుండి మన ప్రయత్నం లేకుండా బయటకు ప్రవహించే ప్రేమ. ఈ ప్రక్రియ మన హృదయంలో జరుగుతుందా? లేదా? అన్నది మనమే గుర్తించగలగాలి.

మనం దేనిని ప్రేమిస్తామో దానికి హృదయపూర్వకంగా దాసులమవుతాము. ఆ దాసత్వంలో ఉన్నందు వలన వచ్చే ఇబ్బంది మనకు కనపడదు. ఆ ఇబ్బందులలో ఎంతో హాయిగా ఉంటుంది. ఇక్కడ ఈ లోకంలో మనకు ఊహ తెలిసిన నాటినుండి రెండిటిలో దేనికో ఒకదానికి దాసుల మవుతాము తప్పించుకోలేము. యేసుప్రభువు నిక్కచ్చిగా చెప్పాడు 'మీరు దేవునికిని, సిరికిని దాసులుగా ఉండనేరరు' అని ఇది యేసుప్రభువు ఇచ్చిన స్టేట్‌మెంట్. దీనికి కామెంటరీ ఏమిలేదు. అందరికి దీని భావము పూర్తిగా అర్థమవుతుంది. అంటే ఈ లోకంలో ప్రతి మనిషి ఈ రెండిటిలో ఒకదానికి బానిస అయివుంటాడు. దేవునికిని, సిరికిని కలుపుకొని ఇద్దరికిని బానిసగా ఉండగలమని కాని, ఉన్నాము అని కాని మనం యేసుతో చెప్పలేము. ఎందుకంటే ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండలేడు. ఒక వ్యక్తి ఇద్దరు యజమానులకు సేవ చేయలేడు. అలా చేస్తే అతడు ఒకణ్ణి ప్రేమించి ఇంకొకరిని ద్వేషిస్తూ ఉంటాడు. లేదా ఒకనికి అత్యంత శ్రద్ధతో సేవచేసి ఇంకొకనిని అశ్రద్ధ చేస్తాడు. మీరు దేవునికిని, డబ్బుకు సేవకునిగా ఉండలేరు.

ఇప్పుడు చెప్పండి నీవు దేవుని ఆజ్ఞ అయిన దశమ భాగమును ప్రేమతో ఇస్తున్నావా? దేవుని ప్రేమించకపోతే ఎవడును ఆయనతో నడువలేడు. ఆయనతో నడువని త్రోవ ముగింపు ఎలా వున్నా, ఈలోకంలో ఉండగానే పరలోకంలో ప్రవేశించము. ఈ లోకంలో ఉండగానే పరలోకంలో జీవించకపోతే ప్రేమ, విశ్వాసాలను బంధించే నిరీక్షణను కలిగియుండలేము. కనుక ఆయనకు అయిష్టులైన వారికి భూమి మీద సమధానము లేదు. ఇంటిలో సమాధానము లేదు. కారణం దొంగిలిన సొమ్ము మన ఇంటిలో ఉన్నది. దొంగసొమ్ము ఇంట్లో పెట్టుకొని ఏ మానవుడు సంతోషంగా సమాధానంగా ఉండలేడు.

మన చుట్టుప్రక్కల దశమభాగము విషయంలో నిక్కచ్చిగా ఉండేవారిని అడగండి. వారు సమృద్ధిలో ఉన్నారా? వారి రాబడితో సంబంధం లేకుండా వారి వనరులతో సంబంధం లేకుండా ఇంటిలో, ఉద్యోగంలో, చదువులో, ఆరోగ్యంలో సమృద్ధిగా ఉన్నారా? లేకుంటే దేవునికి దాసులుగా లేరన్న మాట.

దేవుడే మనకు సవాలు విసురుతున్నాడు. "మీరు దీని చేసి నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారంగా దీవెనలు కుమ్మరించెదను. ఆయన కుమ్మరిస్తే అది మనం చేదవేసుకోలేనంత, మనం పట్టుకోలేనంత విస్తారంగా నేను ఇస్తాను అని అనలేదు. నేను కుమ్మరిస్తాను అంటున్నాడు.

7



# క్రైస్తవులు భయపడతగునా?

రెవ.డా॥ కె.జోసఫ్

ఎంత చెడు పరిస్థితిలోనైనా సంఘ పెద్ద భయాన్ని లోనికి రానివ్వం అని చెప్పవచ్చు. యేసుప్రభుని మాట ప్రకారం నడుస్తూ భయం మనలను కప్పినపుడు దాని అడ్డుకోగలం. కీర్తన 118:6ను నేను వ్యక్తిగతంగా ఇష్ట పడతాను. భయాన్ని పారద్రోలుటకు ఒక మంత్రంగా ఉపయోగిస్తాను. నేను ఎందుకు భయపడకుండా ఉండ గలనో తెలుపుటకు ఆ మాటను ధ్యానం చేస్తుంటాను. యెహోవా నా పక్షమున ఉన్నాడు. (ఆయన ఉన్నాడు కాబట్టి) నేను ఎన్నడు భయపడను. నరులు నన్ను ఏమి చెయ్యగలరు? (అందరిని మించిన ఘనుడు నాలో ఉన్నాడు)

ప్రియ ప్రజలారా! దేవుని వాగ్దానములను ధ్యానించి విశ్వాసమును అభివృద్ధి పరచుకొనుటకు ఎక్కువ సమయమును గడపండి. బైబిలు ధ్యానములో ఉండండి. యేసుతో వ్యక్తిగత సాంగత్యము కలిగియుండుటకు నీ వ్యక్తిగత ఆరాధన ఆయనలో ఉండవలెను. విశ్వాసము పెరిగే కొలది నీ ఆత్మలో నుండి భయము పూర్తిగా నెట్టి వేయబడుతుంది. ఇది ఆత్మీయ చట్టము కనుక ఇది జరుగవలసి ఉన్నది. కనుక విశ్వాస ఆత్మగలవాడవై జయజీవితము జీవించు. మన ప్రధాన శత్రువును గురించి మనం తెలుసుకోవలసినది చాలా ఉన్నది. సమృద్ధియైన కృపలో విశ్వాసవీరులుగా దేవుడు నిన్ను దీవించును గాక.

## నాల్గవ భాగం!

ఉపగ్రహాలు, 7 ఎక్స్‌ల గురించి విశదపరచుటకు నేను చాలా సమయం వెచ్చించుటకు కారణమేమంటే సమకాలీన సంకరజాతి మరియు వాటికన్ జోస్యుయిట్ పోపు వీరిద్దరికీ మధ్య సంబంధం ఈ చర్చి యుగంలో మనం ఈ తరం ఒకరికొకరు ప్రత్యేకముగా సూచించు చున్నది. యధార్ధంగా తిరిగి జన్మించిన విశ్వాసం వారి ఆత్మీయ నేత్రములను చెవులను నేటి పరిస్థితులకు తగినట్టుగా గమనిస్తుండవలెను.

అ.కా. 3:19-21 - **19. ప్రభువు సముఖము నుండి విశ్రాంతి దినములు వచ్చినట్లును**

**20. మీ కొరకు నియమించిన యేసుక్రీస్తును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సునొంది తిరుగుడి.**

**21. అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తల నోట ప్రవచించెను. అంతవరకు యేసు పరలోకవాసియై యుండుట అవశ్యము.**

ఈ భూమి మీదనున్న మానవాళి మాత్రమే విశ్వంలో నివసించటంలేదని తమ గొప్ప సృజనతో అందరికీ తెలియజేయుటకు వాటికన్ సిద్ధంగా ఉందని చాలా మందికి తెలియదు. ఈ భూమికి సంబంధించని సహోద రులు ఈ భూమిని అప్పుడప్పుడు దర్శింప వస్తున్నారని వారు (యఫ్.టి.యస్.) తెలియజేయబోతున్నారు. ఇ.టి.లు వచ్చారని యు.యఫ్.ఒ.లు చెప్పటమే దీనికి నిదర్శనం. వారు ఏమి చెబుతారంటే మనలను చేరలేని ఒక ఖగోళము 7ఎక్స్ అనే గ్రహం. తన నాలుగు ఉపగ్రహాల(చందమామ) వంటి వాటిలో ఒకటి ఇ.టి.యస్. ఇక్కడ నుండే మన దగ్గరకు వస్తున్నారని తెలుస్తుంది.

ఈ కథనంలో మోసగాడైన ఒక రక్షకుని కూడా వీరు తయారు చేసి క్రైస్తవుల భావోద్వేగాలను మొత్తం ఏకపరచ టానికి వాటికన్‌లో ఖగోళశాస్త్రవేత్తయైన ఫాదర్ గియాన్ ఇలా చెబుతున్నారు.

క్రైస్తవులు దేవుని యెడల వారి విశ్వాసమును వెంటనే వదులుకోనవసరం లేదు. అనుకోని విధంగా ఆకస్మికంగా వెలుగులోనికి వచ్చిన వేరు ఖగోళ నాగరికతను గురించి మతపరమైన భావనలు జోడించవద్దు. ఏది ఏమైనప్పటికి భూమికి సంబంధించని గ్రహాల సంగతి వివరించేటప్పుడు సువార్తలను మరలా మరలా చదివి కొత్తగా వచ్చిన సిద్ధాంతాలకు (లీమార్టిన్ వ్రాసినవి) పరిగణ లోనికి తీసుకొనవలయును.

నేను చెప్పే దానిని గమనించండి. కేథలిక్ సంఘా లలో బైబిలు మాత్రమే మానవ రక్షణకు ఏర్పాటు చేయబడిన గ్రంథం అని నమ్మని వారే ఎక్కువమంది అని నేనెరుగుదును. క్రైస్తవ మత విశ్వాసము జనులను అణచి పెట్టి ఉంచగల శక్తి కలిగివున్నది.

రాయల్ సొసైటి – అస్ట్రోనోమల్ రాయల్ ఆఫ్ గ్రేట్ బ్రిటన్ చెప్పేదేమంటే గ్రహాంతరవాసులు ఉన్నారని చెప్ప టానికి తిరుగులేని నిదర్శనం చెప్పుకోగదిన ప్రమా ణాలు ఉన్నాయని వాదిస్తున్నారు. మరో జీవరాశి ఉందనిన విశ్వాసం రోజురోజుకు బలపడుతూ ఉంది.

గ్రహాంతర జీవుల ఉనికి కేవలం ఒక ఊహగా కాకుండ మానవాళికి సంబంధమైనదిగా చేసే ఋజువులు సమీపిస్తున్నాయి.కొంతమంది క్రైస్తవులు గ్రహాంతర జీవ జ్ఞానము మరియు ఎగిరే పళ్ళాలు అనేవాటిని అలంకార ప్రాయంగా కొట్టివేస్తుంటారు. వీళ్ళకు అతీత విషయా లంటే భయం. అంటే మానవాతీతమైనవి. నెఫీలీయులు, అద్భుతాలు, సూచనలు అంత్యదినాల్లో ఆకాశం నుండి అగ్ని దిగే విషయం మొదలైనవి నమ్మటం అంటే భయ పడతారు. వీరు బైబిలు చరిత్రను మరచిపోతారు. గ్రహాంతర విషయాలు, హైబ్రీడ్‌వంటివి పిచ్చి విషయా లుగా లెక్కిస్తారు. అయితే కన్యక గర్భము ధరించటం, గాడిద మాట్లాడటం, గొడ్డలి తేలటం వంటి విషయం ఆలోచించరు. ఎర్రసముద్రం చీల్చబడి లక్షలమంది దాటటం ఊహించటానికి అసాధ్యమైన క్రియ అయితే దేవునికి ఇది సాధ్యం. ఒక్కరోజు పని మాత్రమే.

కేథలిక్ వర్గము మనుష్యులచే ఏర్పాటు చేయబడింది. సంఘాన్ని ఉచ్చులోకి దించే అన్ని విషయాలు, భయాలు, చర్చి కట్టడాలు విగ్రహాలు ఆత్మీయ జీవితానికి సంబంధం లేదు. నిజమైన ఆత్మీయ వ్యక్తులు దేవునితో సంబంధం కలిగి ఉంటారు. వారు దినమెల్ల కలిగి యుంటారు. బాహ్య సంబంధమైనవి నిజమైన ఆరాధన ఇవ్వలేదు. ఆయన వాక్యానికి మనం పశ్చాత్తాపం, వినయం కలిగిన హృదయం కలిగి ఆయన వద్దకు వస్తాము, ఆయనను కనుగొంటాము (యెషయా 66:2).

## గ్రహాంతర రక్షకుడు?

గ్రహాంతర వాసుల సందర్శనానికి ఇది అనుకూల సమయం? గడచిన కాలంలో గ్రహాంతర వాసుల ఉనికి కనుగొనబడింది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో ఒకరో, ఇద్దరో చూశారనే సాక్ష్యం కంటె ఇప్పుడు పట్ట ణాల్లో ఎక్కువ మందికి గ్రహాంతర వాసులు దర్శనమిస్తు న్నారన్నది సత్యం. గ్రహాంతర వాసులు అంటే దుష్టశక్తులు కాదని వారు ఈ విశ్వంలోని వేరే గ్రహాలలో నివసించే వారని ప్రజలు అర్థం చేసుకోవటానికి సినిమాలు, కథలు పుస్తకాలు సహాయపడుతున్నాయి (ఎఫెసి. 6:12). గ్రహాంతర జీవుల గురించి చెప్పబడింది ఏమంటే వీరు ఇతర గ్రహము నుండి రక్షకుడిని తీసుకొని వచ్చి ఈ మానవుల బలహీనతలు, సమస్యలు, ఘోరమైన స్థితిని తొలగింపజేస్తారు. ఇంక ఇలా అంటారు – వీరు ఇవన్ని తప్పించుకోవడానికి అతని వంటి అక్షయ దేహం పొందే పరికరాన్ని ఇస్తాడని అది వారి శరీరంలోకి పంపితే ఈ లోకం నుండి ఒక క్రొత్త లోకంలోకి తీసుకొని పోతారు. సాతానుడు వాని దూతలు నిత్య నరకంలోకి పోకుండా మనుష్యకుమారుని అడ్డుకుంటాడని సాతాను ఓ పెద్ద అబద్ధాన్ని సృష్టించాడు.

ఇది ఒక అబద్ధం, ఊబిలాంటిది. అయితే సాతాను ఇలాంటి కార్యక్రమాలు చేయటం నోవహు దినాలలో జరిగినట్లు జరుగుతుందని యేసుప్రభువు చెప్పాడు. సిలువ వేయబడుటకు ముందు ఒలీవతోటలో ఆయన తన శిష్యులకు అంతంలో ఎలా ఉంటుందో చెప్పాడు. మత్తయి 24:37–39

**37. నోవహు దినములలో ఏలాగుండెనో మనుష్య కుమారుని రాకడయును ఆలాగే ఉండును.**

**38. జలప్రళయమునకు ముందటి దినములలో నోవహు ఓడలోనికి వెళ్ళిన దినము వరకు, వారు తినుచు త్రాగుచు పెండ్లి చేసుకొనుచు పెండ్లికిచ్చుచు నుండి**

**39. జలప్రళయమువచ్చి అందరిని కొట్టుకొనిపోవు వరకు ఎరుగకపోయిరి. ఆలాగుననే మనుష్యకుమారుని రాకడ ఉండును.**

ప్రతిరోజు జరిగే కార్యక్రమాలు తినడం, తాగడం, పెళ్ళి చేసుకోవటం అనే విషయాల గురించి యేసు ఎందుకు చెప్పాడు. మనుష్యులు జాగ్రత్తగా లేకపోతే ప్రమాదం జరుగుతుందని ప్రవచించాడు. 38వ వచనంలో **'వారు'** అంటే దేవదూతలు. వీరు మానవులను పెళ్ళిచేసుకుంటు సామాన్య జీవితం జీవించారు. దేవుని ఆజ్ఞలు మీరసాగారు. దేవుడు ఏర్పరచిన సరిహద్దులు చెరిపివేశారు. (ఆది 6:2) ఇటువంటి అసహజకార్యక్రమాలు జరుపుటకు క్రీస్తు రాకడ సమీపమని గ్రహించాలి. తను మొదటిసారి జలప్రళయం ద్వారా నాశనం చేసిన విషయం తెలిసికూడా ఈ పద్ధతి కొనసాగుటకు ఎందుకు అనుమతిస్తున్నాడు. ఎందుకంటే తిరుగుబాటు జనాంగం ఎవరికి తల వంచాక తమపై తాము మాత్రమే దేవుళ్ళుగా ఉండాలనుకుంటున్నారు. తమకు తాము రక్షించుకోగలము అనే పిచ్చి భ్రమలో కొనసాగేటట్లు దేవుడు వాళ్ళను వదిలివేశాడు. ఒక హేతువాద భావాలు గల పరిణామక్రమ శాస్త్రవేత్త తాను దేవునిలా మారాలనుకుంటున్నట్లు బహిరంగ ప్రకటన చేశాడు. తాను మనిషిలోని జీవాన్ని రూపొందిం చుతానని దాని ద్వారా చనిపోయిన తన తండ్రిని బ్రతికించటం తన లక్ష్యమని చాలా పొగరుగా ప్రకటించాడు.

ఇటువంటి భావాల వ్యక్తులు మోసం నుండి పుట్టినవారు. ఆదాము హవ్వలకు ఆశ చూపించిన సాతానుని పండు – దేవుళ్ళులాగా ఉంటారనినదే కదా? వారు హవ్వతో మీరు ఈ పండు తిను దినమున దేవతలవలె ఉంటారన్నాడు. ఇదే బూచి పండు. దేవుళ్ళులాగా ఉంటారు అనే బూచి పండుతో నేడు కొన్ని వేలమంది వేరే గ్రహం నుండి వచ్చిన రక్షకుని మాటను నమ్ముతారు. వారు చేయవలసినది కేవలం ఆ ముద్రను ధరించడం. అలా చేసినపుడు దేవుళ్ళులాగ వేరొక ఆత్మీయ స్థితిని చేరుతారని నమ్మకం.

స్త్రీ, పురుషులను మరొక క్రొత్త లోకంలోకి తీసుకొని వెళ్తాను అనే వాగ్ధానంతో ఈ లోకంలో తన ప్రస్థానం ప్రారంభించడానికి ఈ మోసపరచు రక్షకుడు రెక్కలు కట్టుకొని సిద్ధంగా ఉన్నాడు. వీడు అనుకూల సమయంలో ముందుకు వచ్చి నమ్మినవాళ్ళకు క్రీస్తుతత్వం ప్రసాదిస్తానని ప్రకటిస్తాడు. ఇశ్రాయేలీయులు 1948 సం॥లో తమ గుర్తింపు సాధించి నప్పటి నుండి ఈ గ్రహాంతర జీవులు మోసపరచు అబద్ధికునికి అనుకూలమైన ప్రాధమిక చర్యలు ప్రారంభించాయి. వీరు రాస్‌వెల్, న్యూ మెక్సికోలో 1947లో ఎందుకు ప్రత్యక్ష మయ్యారు. తమ ప్రస్థానం ఎందుకు ప్రారంభించారు? అమెరికా ప్రభుత్వం ఒక గొప్ప విషయాన్ని ఎందుకు దాచి పెట్టింది? ఇపుడు ఇశ్రాయేలు మరల దేశంగా ఉనికి ప్రారంభించింది. సాతానుకు లేఖనాలు బాగా తెలుసు. వాడు తన సమయం దగ్గరౌతుందని క్రీస్తు భూమిని స్వాధీనం చేసుకుంటాడని గ్రహించాడు.

### సాతాను మోసానికి డార్విన్ సిద్ధాంతం సిద్ధపరిచింది:

19వ శతాబ్ధంలో డార్విన్ వెలుగులోకి తెచ్చిన జాన్ పరిణామ క్రమ సిద్ధాంతం మీద అంత్యదినములలో

**...మిగతా 17వ పేజిలో**

## స్త్రీల విభాగము



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

# అబీగయీలు

కర్మెలులోని మాయోను అనే ఊరిలో ఒక ఆస్థిపరుడున్నాడు. అతని పేరు నాబాలు. బహు భాగ్యవంతుడు. అతనికి మూడు వేల గొఱ్ఱెలు, వెయ్యి మేకలు ఉన్నాయి. పొలాలు, మాన్యాలు కూడా ఉన్నాయి. అతడు భాగ్యవంతుడే గాని మోటువాడు. దుర్మార్గుడు కూడా. ఎప్పుడు మస్తుగా తినడం, మత్తుగా తాగడం అతని అలవాటు.

అతని భార్య మాత్రం చక్కనిది, అందమైనది. అంతేకాదు సుబుద్ధిగలది, శాంత స్వభావము గలది కూడా. అందుకే అతడు దుర్మార్గుడైనా ఏ కలతలు, లేకుండా సంసారం సాగిపోతుంది. ఆమె పేరు అబీగయీలు.

సౌలు దావీదును చంపాలని వెదకుతూ ఉన్న సమయంలో దావీదు తన దగ్గర నమ్మకంగావున్న ఆరువందల మంది మనుష్యులను వెంటబెట్టుకుని సౌలు నుండి తప్పించుకొని కెయిలా నుండి మాయోను అరణ్యములోకి వెళ్ళిపోయి అక్కడ దాక్కున్నాడు. భాగ్యవంతుడైన నాబాలు గొఱ్ఱెలను మేకలను కూడా వారి కాపరులు అదే అరణ్యంలో మేపుతున్నారు. దావీదు అతని అనుచరులు వారితో పరిచయమేర్పరచుకొని వారితో స్నేహంగా ఉంటూ వారికి సహాయం చేస్తూ ఉండేవారు. వారికి ఏ నష్టము కలుగకుండా తోడు నిలిచేవారు.

గొఱ్ఱెల బొచ్చు కత్తిరించు కాలం వచ్చినపుడు అక్కడివారు ఒకరికొకరు విందులు చేసుకోవడం ఆచారం. ఒకసారి అలాంటి సమయం వచ్చినపుడు నాబాలు ఇంట్లో గొప్ప విందులు జరుగుతున్నాయి. భాగ్యవంతులు గనుక మరింత అట్టహాసంగా జరుగుతూ ఉన్నాయి. నాబాలు భార్య అబీగయీలు రుచిగల భోజనాలు తయారుచేయడంలో ప్రావీణ్యురాలు. ప్రేమతో ఆతిధ్యం చేయడంలో ఆమెకు ఎవరూ సాటిరారు. ఇప్పుడు ఇల్లు పసందైన వంటకాలతో, అతిధులతో బహు సందడిగా ఉంది. ఇక నాబాలు సంగతి చెప్పేదేముంది? బాగా తినడం, తాగి మత్తుగా పడివుండడం. అతడు తరచుగా చేసేది అదే కదా! అతడు మద్యం తాగి మత్తుగా పడివున్నా భాగ్యవంతుల ఇళ్ళలో జరగవలసిన రాచకార్యాలన్ని చక్కబెట్ట గల సమర్ధురాలు అబీగయీలు. పనివారందరి యెడల దయాదాక్షిణ్యాలు చూపిన ప్రేమ పాత్రురాలు. ఇరుగు పొరుగు వారందరిలో గౌరవస్థానాన్ని నిలువబెట్టుకో గలిగిన జ్ఞానవంతు రాలు. మంచి మర్యాదలకు ఏ కొరతా లేకుండా కాపాడుకో గలిగిన వివేకవంతురాలు.

ఇప్పుడీ విందు సమయంలో పిలువవలసిన వారందరినీ పిలచారేమోగాని దావీదును, అతని అనుచరులనూ మాత్రం పిలువలేదు. దావీదు తనకు తానే ఈ విషయం విని తన అనుచరులలో పదిమందిని పిలిచి కర్మెలులోని నాబాలు దగ్గరకు పంపించాడు. ఆ భాగ్యవంతుని కుశల ప్రశ్నలడుగమన్నాడు. 'నీకును, నీ ఇంటివారికిని, నీకు కలిగిన అంతటికిని క్షేమమవునుగాక' అని పలుకమన్నాడు. తరువాత విషయం ఈ విధంగా తెలియజేయమన్నాడు.

'నీయొద్ద గొఱ్ఱెల బొచ్చు కత్తిరించువారున్నారని తెలియ వచ్చింది. నీ గొఱ్ఱెల కాపరులు మా దగ్గరున్నప్పుడు, మేము వారికి ఏ కీడూ చేయలేదు. వారు కర్మెలులో వున్నప్పుడు ఏదీ పోగొట్టుకోలేదు. ఈ విషయం వారే చెప్తారు. కాబట్టి నా పనివారికి దయ చూపించు. నీ కిష్టం వచ్చినట్టే నీ దాసులకు నీ కుమారుడైన దావీదుకు ఇవ్వాలి' అని దావీదు దాసులు నాబాలుకు చెప్పారు.

నాబాలు మోటువాడు, దుర్మార్గుడు, మంచి మాటలు అతని నోటివెంటరావు. పైగా అతడిప్పుడు మంచి మత్తులో మునిగి తేలుతున్నాడు. అందుకే ఇప్పుడు మాటలు మరీ

కఠినంగా వచ్చాయి. 'దావీదు ఎవడు? యెష్షయి కుమారు డెవడు? ఎప్పుడో తమ యజమానుని వదలి పారిపోయిన పనివాళ్ళను ఎవరు జ్ఞాపకం వుంచుకుంటారు? నేను సంపాదించుకున్న నా అన్నపానాలు, నా గొఱ్ఱెల బొచ్చు కత్తిరించు వారి కొరకు నేను వధించిన పశుమాంసము నేను బొత్తిగా ఎరుగని వాళ్ళకు ఇస్తానా?' అంటూ మాట్లాడాడు. దావీదు పనివాళ్ళు ఈ మాటలన్నీ దావీదుకు వెళ్ళి చెప్పారు. దావీదుకు విపరీతమైన కోపం వచ్చింది. తన అనుచరులందరిని కత్తులు ధరించమన్నాడు. తానూ ఒకటి తీసుకున్నాడు. తెల్లవారేసరికి నాబాలు సంతతిలో ఒక్క మగపిల్లను కూడ వుండనియ్యకూడదని శపథం చేసి బయలుదేరాడు.

నాబాలు దాసులకు యీ విషయం తెలిసింది. పనివాడు ఒకడు పరుగెత్తి విషయం వెంటనే నాబాలుకు చెప్పక జ్ఞానయుక్తంగా నడచుకోగల తమ యజమానురాలికే చెప్పాడు. దావీదు కుశల ప్రశ్నలడగాలని తన దాసులను పంపిస్తే మన యజమానుడు వాళ్ళతో కఠినంగా మాట్లాడాడు. వాళ్ళు మేము అరణ్యంలో వుండగా మాకు చాలా ఉపకారం చేసినారు. మాకు చుట్టూ కాపలాగా వుండి రాత్రింబగళ్ళు మాకు ప్రాకారంగా నిలిచారు. ఇప్పుడు నీవు చేయవలసినది జాగ్రత్తగా ఆలోచించు. మన యజమానుడు బహు పనికి మాలినవాడు అని చెప్పాడు. అబీగయీలు ఒక్కమాట కూడ ఎవరితో ఏమియు చెప్పక మంచి ఆలోచన చేసింది. త్వరపడి రెండు వందల రొట్టెలు రెండు ద్రాక్షతిత్తులు, వండిన ఐదు గొఱ్ఱెల మాంసం, ఐదు మానికల వేచిన ధాన్యం, మూడు ద్రాక్ష గెలలు, రెండు వందల అంజూరపు అడలు గార్ధభముల మీద వేసి తన దాసులతో ముందుగ పంపంది (1సమూ 25:19). తానొక గార్ధభము మీద ఎక్కి దావీదు దగ్గరకు బయలుదేరింది. తెల్లవారులోగా నాబాలు సంతతిలో ఒక్క మగపిల్లనైనను బ్రతుక నియ్యకూడదని శపథం చేసి కత్తులతోను ఆయుధాలతోను వస్తున్న దావీదు ఆమెకు ఎదురయ్యాడు. అబీగయీలు గార్ధభము మీద నుండి దిగి దావీదుకు సాష్టాంగ నమస్కారం చేసింది. అతని పాదాలు పట్టుకుంది.

నీ దాసురాలను అంది. దుష్టుడైన నాబాలు మాటలు లక్ష్యపెట్టవద్దన్నది. కీడు చేయకుండా ప్రాణహాని చేయకుండ యెహోవా చెయ్యి నిన్ను రక్షించింది. నా తప్పును క్షమించి తెచ్చిన కానుకను స్వీకరించుమని అతని వేడుకుంది. నీవు యెహోవా యుద్ధాలు చేసినవాడవు గనుక ఆయన నీకు శాశ్వత సంతతి ఇస్తాడని దీవించింది. నీవు బ్రతుకుదినాలన్ని నీకు ఏ అపాయము కలుగకూడదంది. ఎవరైనా నిన్ను హింసించాలని, ప్రాణం తీయాలని చూస్తే నీ ప్రాణం దేవుడైన యెహోవా యొద్దనున్న జీవపుమూటలో కట్టబడుతుందని చెప్పింది. అబీగయీలు చెప్పిన మాటలు దావీదు విన్నాడు. ఆమె వినయవిధేయతలు, దేవునియందు భయభక్తులూ, జ్ఞాన వివేకములూ అతని ధృఢనిశ్చయాన్ని మార్చేశాయి. వెంటనే ఆమెతో నేను పగతీర్చుకొనకుండ, ప్రాణం తీయకుండా నన్ను ఆపిన నీవు ఆశీర్వాదము నొందుదువుగాక! నీవు చూపిన బుద్ధి విషయమై నీకు ఆశీర్వాదము కలుగునుగాక! నీవు త్వరపడి ఎదుర్కొనకపోతే, యెహోవా జీవముతోడు నాబాలు కుటుంబములో ఒక మగపిల్లవాడు కూడ బ్రతికి వుండకపోను. ఇది నిశ్చయం అని చెప్పి ఆమె తెచ్చిన కానుకను తీసు కున్నాడు. సమాధానంగా ఇంటికి వెళ్ళమన్నాడు.

అబీగయీలు తిరిగి తన ఇంటికి వెళ్ళింది. అక్కడ నాబాలు మంచి మత్తులో వున్నాడు. అబీగయీలు అతనితో ఏమీ చెప్పలేదు. అతనికి మత్తులో చెప్తే అల్లరి ఎక్కువగును తక్కువ కాదుగదా! అందుకే జ్ఞానయుక్తంగా నడుచుకుంది. మొదటి నుండి తన ఇంటికి ఇలాగే సరిదిద్దుకుంటూ, నాబాలు చేస్తున్న తప్పులు సవరించుకుంటూ సమర్ధవంతంగా చేసుకుంటూ వచ్చింది.

జ్ఞానవంతురాలు తన ఇల్లుకట్టును. మూఢురాలు తన చేతులతో తన ఇల్లు ఊడబెరుకును (సామె 14:1).

అబీగయీలు జ్ఞానవంతురాలు. తన భర్త, మోటువాడైన, దుర్మార్గుడైన, తాగుబోతువాడైనా, అతని తూలనాడటంగాని, ఎవరికైనా అతడు పెట్టేబాధలు, అతడు చేసే దుర్మర్గపు పనులను గూర్చి చెప్పడంగాని, కోపపడడం గాని, విసుగు పడడంగాని చేయలేదు. కనీసం పనివాళ్ళతో కూడా అతని గూర్చి మాట్లాడినట్టు కనబడదు. నాబాలు దావీదు సేవకులతో పలికిన మాటలు చెప్పినపుడు ఆమె ఎవరితో ఏమీ మాట్లాడక తను చేయవలసిన పని చేసింది. ఇంకా పనివాడే " మన

యజమానుడు బహు పనికిమాలిన వాడు ఎవరినీ మాటలాడ నీయడు" (1సమూ 25:17) అనినప్పుడు కూడా అబీగయీలు అతనిని గూర్చి ఒక్కమాట పలికినట్టు కనబడదు. ఇంతటి ఓర్పు, సహనం కలిగిన శాంతమూర్తి అబీగయీలు. తెల్లవారి అతని మత్తు తగ్గే వరకు ఓపిగ్గా కనిపెట్టింది. అంతవరకు కొద్ది గొప్ప అతనితో ఏమీ చెప్పలేదు. ఉదయం అతని మత్తు పూర్తిగా తగ్గిన తరువాత జరిగిన సంగతులన్ని వివరించి చెప్పింది. అతనికి భయంతో గుండె పగిలింది. బిగుసుకుని పోయాడు. పది రోజులయ్యాక యెహోవా అతని మొత్తగా అతడు చనిపోయాడు (25:37,38) "పగ తీర్చుకొనుట నా పని, నేనే ప్రతిఫలమిత్తును" అని ప్రభువు చెప్పాడు. (రోమా 12:19). దేవుడే అతనికి తగిన ప్రతిఫలం ఇచ్చాడు. మన శత్రువులు ఎటువంటివారైనా దేవునికి అప్పగించి సహనంతో కనిపెట్టడం ఎంతో మంచిది కదా! అబీగయీలు సహనం దావీదును కూడా పగతీర్చుకోకుండా ఆపింది. తానూ ఎంతో సహనం వహించింది. చాలామంది స్త్రీలు ఎప్పుడూ తమ భర్తలపై సణుగుకోవడం, విసుగుకోవడం, ఇతరులకు చాడీలు చెప్పడం చేస్తూవుంటారు. కాని సంపూర్తిగ దేవునికి అప్పగించి సహనంతో ఎదురుచూడడం ఎంత అవసరమో అబీగయీలును చూసి తెలుసుకోవలసివున్నది. పరీక్షించడానికే అటువంటి పరిస్థితులు దేవుడు కలిగించవచ్చునేమో కదా! పరీక్షకు నిలువబడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్షవలన శుద్ధపరచబడు చున్నది కదా! (1పేతురు 1:7) నాబాలు చనిపోయిన తరువాత దావీదు అబీగయీలును ఒంటరిగా వుండనివ్వలేదు. ఆమెలో ఉన్న శాంతము, సహనము, వినయము, విధేయత, విజ్ఞానము, వివేకము, ముఖ్యంగా దేవునియందలి భయం, భక్తి దావీదును బాగా ఆకర్షించాయి. తన జీవితంలో ఆమె సహాయం, సహకారం చాలా అవసరం అని తెలుసుకున్నాడు. అందుకే తన దాసులను ఆమె యొద్దకు పంపి తనను వివాహం చేసుకోవలసిందిగా అర్థించమని పంపాడు. ఇంతకుముందు తన ప్రాణాలు కాపాడుమని అర్థించడానికి అబీగయీలు దావీదు వద్దకు వెళ్ళింది. కాని ఇప్పుడు దావీదే ఆమెను అర్థించే స్థితికి వచ్చాడు. ఇదంతా ఆమె మంచి గుణగణాల వలనే అని మనకు అర్థమవుతుంది. అయినా దావీదు ఆమెను అర్థించడానికి ఆమె యొద్దకు మనుష్యులను పంపినపుడు ఏ మాత్రము గర్వించక బహు వినయంతో " నా ఏలినవాని చిత్తము, నా యేలినవాని కాళ్ళు కడుగుటకు నా యేలినవాని దాసురాలగు నేను సిద్ధముగా ఉన్నాను" అని (1సమూ 25:41) చెప్పి త్వరగా లేచి గార్దభం మీద ఎక్కి దావీదు దగ్గరకు వెళ్ళింది. అతడు ఆమెను వివాహం చేసుకున్నాడు. దావీదుతో కూడ చాలా ప్రదేశాలు తిరిగింది. హెబ్రోనుకు వెళ్ళినపుడు కిల్యాబు అనే కుమారునికి జన్మనిచ్చింది. సౌలు చనిపోయిన తరువాత దావీదు యూదావారి మీద రాజుగా పట్టాభిషేకం పొందాడు. అప్పుడు అబీగయీలు "మహారాణి" అయింది. యెహోవాయందు భయభక్తులు కలిగిన స్త్రీ కొనియాడబడును. చేసిన పనినిబట్టి అట్టివారికి ప్రతిఫల మియ్యదగును (సామెతలు. 31:31)


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**

**www.onlinetelugubible.net**

# సాక్ష్యము

నా పేరు మందుల జాకబ్. గుంటూరు జిల్లా క్రోసూరు మండలం ఊటుకూరు గ్రామములో మా తండ్రి జ్ఞాన సుందరం తల్లి లక్ష్మి నివసించారు. వారికి మేము నలుగురు సంతానము. ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు. నేను నాల్గవ వాడిని. మేము గంగదేవతను, వెంకటేశ్వరస్వామిని పూజించేవారము. ఊటుకూరు ప్రక్కన నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉరవకళ్ళ దగ్గర గంగమ్మ కొండ దగ్గర జరిగే జాతరలో మా తండ్రి ప్రముఖ పాత్ర వహించే వాడు. మా అమ్మమ్మగారి ఊర్లోనే ఎలిమెంటరీ చదివాను. తర్వాత మా కుటుంబము హైదరాబాదుకు తరలి వచ్చాము. అక్కడ నేను ఇంటర్ వరకు చదివాను.

మా తండ్రిగారు జూబ్లిహిల్స్‌లోను, బొల్లారంలోను సెక్యూరిటీగార్డుగా పనిచేశారు. కుటుంబ పోషణకై రాత్రుల్లో కూడా పనిచేసి ఎక్కువ డబ్బు సంపాదించేవాడు. తోటి పని వారిలో కొందరు అసూయ పడేవారు.ఒకరోజు సాయంత్రం కొందరు కిరాయి గూండాలు మా ఇంటికి వచ్చి మా తండ్రిని ఇంట్లో నుండి బయటకు ఈడ్చి దారుణంగా మా కండ్ల ముందే కొట్టారు. నేను ఒక ఇనుపరాడ్ తీసికొని వారి మీదకు వెళ్తుంటే మా ఇంట్లో వారు ఇరుగు పొరుగు వారు నన్ను ఇంట్లో పెట్టి తాళం వేశారు. సంఘటన చూచిన వాళ్ళెవరు  న్యాయం చెయ్యలేదు. నాలో ప్రతీకార జ్వాల రగులుతూ వచ్చింది. నా తండ్రిని కొట్టిన వారినే కాక వారి కుటుంబమును నాశనం చెయ్యలని దివారాత్రులు ఆలోచించ సాగాను.కడప వెళ్ళి నాటు బాంబులు తెచ్చి వారిని చంపాలనుకొన్నాను. కాని బాంబులు ఒక్కోసారి మనకే హాని కలిగిస్తాయని తెలుసుకొని ఆ ప్రయత్నం విరమించాను. అక్కడే రాజు అనే రౌడీ షీటరు కత్తి వాడుక చెయ్యటం నేర్చుకో అని సలహా ఇచ్చాడు.

తర్వాత సికింద్రాబాదు పద్మారావునగర్‌లో ఒక అపార్ట్ మెంట్ సెక్యురిటిగా మా తండ్రి పనిచేయసాగాడు. మేము అక్కడే నివశించేవారము మా ఇంటి ఎదురుగా రౌడీషీటరు ఉండేవాడు. అతని దగ్గర నేను సలహాలు తీసుకొనేవాడిని. సికింద్రాబాదులో ఉండే రౌడీలతో సహవాసం చేయసాగాను. మూడునెలల వరకు వాళ్ళు నన్ను నమ్మలేదు. నమ్మకం ఏర్పడిన తర్వాత వాళ్ళు నన్ను తమ గ్యాంగ్‌లో చేర్చుకొన్నారు. కత్తి వాడటం మొదట నేర్పించారు. రెజిమెంటల్ బజారులో గ్యాంగ్ లీడరు మామూళ్ళడిగించే వాడు. పదిమందిలో ఎలా తప్పించుకోవాలో నేర్పించాడు. అలా మూడు సంవత్సరాలు గడిచాయి. నేను రౌడీ షీటరునయ్యాను. త్రాగుడు, జూదం, వ్యభిచారం బాగా అలవడ్డాయి. నాకు ఆరోగ్యం క్షీణించ నారంభించింది. కడుపులో తీవ్రమైన నొప్పి బయలుదేరింది. ఆ నొప్పికి తట్టుకోలేక ఇంకా త్రాగేవాడిని. అరవైఅయిదు కేజీలు బరువు ఉండేవాడిని ఇరవైఅయిదు కేజీలకు వచ్చాను. డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళారు. నా గుండెలో చిల్లులు పడినవని చెప్పారు. అప్పుడప్పుడు ఫిట్సు వచ్చేవి. అప్పుడు పడిపోయే వాడిని. జూబ్లిహిల్సులోని తెలిసిన వారు రికమెండ్ చేసినందున అపోల్లో హాస్పటల్‌లో పరీక్షించారు. ప్రేగులు ఒక ప్రక్క కొరుక్కుపోయినవని కడుపులో రక్తం గడ్డలు ఏర్పడినవని చెప్పారు. దాని మీద పచ్చకామెర్లు వచ్చినవి. నేను చనిపోతానని తేల్చివేశారు. లక్షలు ఖర్చు చేసినా నేను బాగవనని చెప్పారు. ఇక నేను దేవాలయాలన్నీ దర్శిస్తూ తిరిగాను. కాని డాక్టరు అలా డబ్బు ఖర్చు చేయకుండా అతను చనిపోతాడు కదా అప్పుడు అవసరమైన ఖర్చులకు దాచ మన్నారు. నేను తిరుపతికి ఏడుసార్లు వెళ్ళి నీరసించిపోయాను.

మా యింటి ప్రక్కనున్న హిందువులు నన్ను యేసు ప్రభువును నమ్ముకో అన్నారు. పెద్ద దేవుళ్ళు నాకు ఏమి సాయం చెయ్యలేదు, ఈ చిన్న దేవుడు ఏమి చేస్తాడు అన్నాను. మా ఊరివాడైన నాగేశ్వరరావు అనే ఆయన యల్.బి.నగర్‌లో ఉంటున్నాడు. ఆయన యేసుప్రభువును తెలుసుకున్నాడు. ఒకరోజు బైబిలు తీసుకొని వచ్చి నాకిచ్చి చదవమన్నాడు. నేను యేసుప్రభువు ద్వారా రక్షించబడ్డాను. నువ్వు కూడా యేసుప్రభువు ద్వారా స్వస్థత పొందుతావు ఆయనను విశ్వసించు అన్నాడు. నన్ను మందిరానికి రమ్మని బలవంతం చేసేవాడు. నాకు నిత్యము యేసును గురించి చెప్తుండేవాడు. ఆ బోధలన్నీ విన్న మా అమ్మ యేసును నమ్ముకుంది.

సికింద్రాబాద్‌లో ఒక చర్చికి వెళుతూవుండేది. రోజూ ఇంట్లో ప్రార్థన చేసుకొనేది. నాకు అన్నం పెట్టడానికి నా వద్దకు వస్తే నువ్వు ప్రార్థన చేసుకున్న చేతులతో నాకు అన్నం పెట్టవద్దు అన్నాను. ప్రార్థన చేస్తే ఒప్పుకునేవాడిని కాదు. అందువలన ఆమె బాత్రూంలోకి వెళ్ళి ప్రార్థన చేసుకొనేది. ఒకరోజు నేను బాత్రూంలోకి వెళ్తుంటే మా అమ్మ అక్కడ నా కొరకు ఏడుస్తూ ప్రార్థిస్తుంది. నాకు కోపం వచ్చి బాత్‌రూం తలుపును కాలితో గట్టిగా తన్నాను. ఆ తలుపు తగిలి మా అమ్మ తలకు గాయం అయ్యి నెత్తురు వచ్చింది. వెంటనే నా కాళ్ళు చేతులు చచ్చుపడి పోయాయి. నన్ను ఎత్తుకొని వెళ్ళి ఇంట్లో పండేశారు.

ఇంతలో సికింద్రాబాద్ నుండి ఫిలింనగర్‌కు మా కాపురం మారింది. అక్కడ నెలరోజులు బెడ్ మీద ఉన్నాను. ఒకరోజు గంజి పిసికి నా నోట్లో పోస్తుంటే ఫిట్సు వచ్చాయి. నానోట్లో నుండి నెత్తురు వస్తుంటే మా అమ్మ పెద్దగా అరవటం మొదలుపెట్టింది. మా యింటి ఎదురుగా కొందరు క్రైస్తవ యవ్వనస్తులు నివశించే పూరిపాక వుంది. ఆ యవ్వనస్తులు మా తండ్రితో కలసి నన్ను మందిరములోనికి తీసికొని వెళ్ళారు. నన్ను మా నాన్న చర్చిలోనికి మోసికొని వెళ్ళి పండేస్తుండగా మా నాన్న కాలుకు స్వస్థత కలిగింది. అంతకుముందు ఆయన కాలు జబ్బుతో బాధపడేవాడు. ఒక్కసారి ఆలయంలో అడుగు పెడితేనే కాలుకు స్వస్థత కలిగింది. కనుక దేవుడు ఈఆలయంలో ఉన్నాడని నమ్మాడు. నన్ను ఆ మందిరములోనే ఉంచాడు. పాస్టరుగారు నా కొరకు ప్రార్థన చేసి కొబ్బరినూనె పూసి కొన్ని బొట్లు నా నోటిలో వేసి ప్రార్థించాడు. అప్పుడు ఫిట్సు ఆగిపోయాయి. అక్కడి విశ్వాసులు నా కొరకు ఉపవాస ప్రార్థనలు చేయసాగారు. నువ్వు చేసిన పాపాలు దేవుని దగ్గర ఒప్పుకో అని చెప్పారు.


నేను చేసిన పాపాలు జ్ఞాపకం వచ్చినప్పుడు నాకు బహు దుఃఖము కలిగింది. ఏడుస్తూనే ఉన్నాను. అర్ధరాత్రివేళ సిలువలో వ్రేలాడుతున్న యేసు కనిపించాడు. ఆయన శరీరం నుండి రక్తం కారుతుంది. కొన్ని రక్తపు చుక్కలు నా మీద పడుతుండగా నేను చూశాను. నేను మనుష్యులను పొడిచినప్పుడు కొంత రక్తము చింది నా మీద పడేది. ఇప్పుడు యేసుప్రభువు రక్తం నా మీద పడుతుంటే నేను భయపడి, యేసును నేను పొడవలేదు. యేసును నేను పొడవలేదు అని అరవటం మొదలుపెట్టాను. నేను పొడవలేదు అని అరుస్తూనే ఉన్నాను.

అప్పుడు మందిరములోని పాస్టరు నా వద్దకు వచ్చి ఏమయ్యింది బాబు అని అడిగాడు. అయ్యా, యేసును నేను పొడవలేదయ్యా, ఆయన రక్తం నా మీద పడిందయ్యా అన్నాను. నీవు ఎలా లేచి నిలుచున్నావు. నిన్నెవరు నిలువ బెట్టారు? అని అడిగాడు. యేసుప్రభువు తన రక్తంతో నిన్ను కడిగాడు, నిన్ను రక్షించాడు అని చెప్పి, మరునాడు ఆదివారం అదే మందిరంలో నా సాక్ష్యం చెప్పించాడు. అప్పటి నుండి నేను మందిరంలోనే ఉంటూ మందిరం ఊడుస్తూ ఉన్నాను. తరువాత హాస్పిటల్‌కి తీసికొని వెళ్ళారు. నన్ను పరీక్షలు చేసి నా గుండె నార్మల్‌గా ఉంది, పేగులు శుభ్రంగా ఉన్నాయి, కామెర్లు కూడా బాగయ్యాయని చెప్పారు. రెండు వారాలు మందిరంలో ఉన్నాను. మా తల్లిదండ్రులు కుటుంబ సమేతంగా యేసును విశ్వసించారు.

ఒకరోజు మందిరంలో నిద్రిస్తుంటే పాస్టరుగారు నన్ను పేరు పెట్టి పిలిచారు. అంటే బాబు, బాబు అని పిలిచారు. నేను లేచి చూస్తే ఎవరూ లేరు. మళ్ళీ నిద్రపోయాను. అలానే రెండవసారి, మూడవసారి జరిగింది. నేను భయపడి, దయ్యమేమో అనుకున్నాను. దుప్పటి బిర్రుగా కప్పుకొని పండుకున్నాను. ఉదయాన్నే పాస్టరుగారు వచ్చినప్పుడు రాత్రి జరిగిన సంగతి చెప్పాను. అప్పుడు ఆయన బాలుడైన సమూయేలు కథ చెప్పి ప్రభువు నిన్ను తన సేవకై పిలుస్తున్నాడు అని చెప్పాడు. నాలుగైదు నెలలు అక్కడే ఉండి పాస్టరుగారితో కలసి సాక్ష్యము చెప్పసాగాను.

2000 జనవరి 1వ తేదీన ఉదయం పది గంటలకు నేను నా జీవితాన్ని ప్రభువు సేవకు సమర్పించుకున్నాను. మార్చి 5న విజిటింగ్ పరిచర్యకు పటేల్‌నగర్ వెళ్ళటానికి సికింద్రాబాద్ స్టేషన్‌కి వచ్చాను. నా చేతిలో డ్రమ్ము వుంది. బస్సు ముందు వైపు పాస్టరుగారు ఎక్కగా వెనుకవైపు నేను ఎక్కుతుంటే వెనుక నుండి రౌడీలు వచ్చి నా నోరు మూసి లాగి ఆటోలో పడేసి, సికింద్రాబాద్ ఏరియాలో కొండ ప్రాంతంలో ఒక పూరిపాకలోనికి తీసుకెళ్ళి నా కాళ్ళు చేతులు

**...మిగతా 21వ పేజిలో**



# మదర్ తెరీసా

బ్రదర్ కె.సామ్రాట్

జీవముగల దేవుడైన యేసుప్రభువు నామమున మీకు శుభములు. బైబిలు గ్రంథములో ఎందరో జీవిత చరిత్రలను చూస్తాము. వారిపట్ల దేవుని ప్రణాళిక ఏమైవున్నదో గమనించగలము. మనము ప్రార్ధనాపూర్వకముగా దేవుని నడిపింపును కోరుకుంటే మనకు అపారమైన జ్ఞానము చేకూరి నిత్యజీవమునకై ఊరెడి నీటిబుగ్గగా వుండునని యేసుప్రభువు చెప్పారు (యోహాను 4:14).

పాతనిబంధన గ్రంథములో ఆదాము, నోవహు, అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, యోసేపు, మోషే, యెహోషువ, దావీదు, సొలొమోను, ఏలియా మరియు ఎలీషా ప్రవక్తలు వారి జీవిత చరిత్రలను చూడగలము. క్రొత్తనిబంధన గ్రంథంలో అపొస్తలుడైన పౌలు జీవితం, ప్రభువైన యేసు చరిత్ర విశదీకరించబడినది. వారి జీవితాలు చదివితే దేవుని ప్రణాళికలు వారి జీవితాల్లో ఎలా వున్నాయో, మన జీవితము పట్ల ప్రభువు ప్రణాళిక ఏమైవున్నదో తెలుసుకొనవచ్చును. మదర్ తెరీసా జీవితముపట్ల ప్రభువుకున్న ప్రణాళి కేమిటో ఆమె జీవితములోని కొన్ని ఘట్టాలను చూస్తే మనకు అర్ధమవుతుంది. మొదటగా ఆమె జన్మము, బాల్యదశ, ప్రేరణ, ఆమె కుటుంబము, భారతదేశానికి వచ్చిన విధము, భారత దేశములో ఆమె జీవితం సాగిన విధానము, నిర్భాగ్యులకు సేవ చెయ్యమని మరో పిలుపు "పిలుపులో పిలుపు", ఆమె ఆరంభసేవలో పడిన కష్టాలు, పరిణితి చెందిన దైవసేవకురాలిగా ఆమె సేవ, వివిధ దేశాలకు సేవ వ్యాప్తిచెందడం, ఆమెకు లభించిన బహుమతులు, చివరగా ఆమె జీవితము ద్వారా యేసుప్రభువు ప్రేమ లోకానికి తెలుపబడి మహిమ పరచబడిన విషయాలు.

మదర్ తెరీసా ప్రభువైన యేసు చిత్తమును ఎరిగి తనపై ఉంచిన పనిని సంపూర్ణముగా నెరవేర్చి భూమి మీద ప్రభువును మహిమపరచినది (యోహాను 17:4).

నేనొక హాస్పిటల్‌కి వెళ్ళాను. అక్కడ ప్రతి అంతస్తులో మదర్ తెరీసా ఫోటో ఉంది. దాని క్రింద "గొప్ప పనులను మనము చెయ్యలేకపోవచ్చు కాని, చిన్న పనులనైనా గొప్ప ప్రేమతో చెయ్యవచ్చు" అని వ్రాసివుంది. ఇది ఆమె నమ్మిన సిద్ధాంతం. మదర్ తెరీసా అతి సామాన్యమైన జీవితాన్ని గడిపారు. కరుణ, జాలి, మంచితనాలకు దర్పణమైన త్యాగశీలంతో నిండిన జీవితం ఆమెది. ఆమె చేసిన విశిష్టమైన ప్రార్ధన ఏమిటంటే "The fruit of silence is prayer, the fruit of prayer is faith, the fruit of faith is Love, the fruit of love is service, the fruit of service is Peace". ప్రార్ధన లేకుండా ఏ సేవను కూడా తలపెట్టలేము. యేసుక్రీస్తు దేవుడై వుండి కూడా తండ్రితో ప్రార్ధనలో గడిపినట్లు చూస్తాము. ప్రార్ధన ద్వారా మదర్ తెరీసా దేవుని చేరుకుని ఆయన ద్వారా శక్తిని, ఆయన చూపించే మార్గాన్ని, ప్రేమను పొందగోరేది. ప్రార్ధన ద్వారా ఆయన ప్రసాదించిన ప్రేమకు కృతజ్ఞతలు తెలియజేసేది. ఎవరి మతం ఏదైనా వారి పూర్ణ హృదయంతో దేవుడిని ప్రార్ధించాలి అని చెప్పేది. ఆమె మానవులందరి గురించి ప్రార్ధించేది. మరి ముఖ్యంగా పేదవారి కొరకు. ఎందుకంటే వారికే గదా దేవుని సహాయం కావల్సింది. ప్రార్ధనలో మునిగిన మదర్ తెరీసాకు ఆనందము, సంతోషములు కలిగి విశ్వాసానికి దారితీసేవి. మదర్ తెరీసా జీవితము దేవునికి పూర్తిగా సమర్పించబడిన జీవితము సజీవయాగమైన జీవితము. ఆ విశ్వాసముతోనే చిన్నవయస్సులో ఇంటిని, తన వారినందరిని వదలి దూర ప్రాంతాలకి వచ్చి ఎన్నో కష్టాలు, బాధలు అనుభవించడానికి దోహదపడింది. ఈ

దృఢవిశ్వాసం తోనే ఆమె తాను కన్న కలలను హృదయ పూర్వకంగా నెరవేర్చగలిగింది. ఆమె ఎప్పుడు నిరుత్సాహ పడలేదు. తన పనిని మధ్యలో వదలి వేయలేదు. అటువంటి విశ్వాసంతోనే ఆమె ఒక సంస్థను ప్రారంభించింది. తానొక్కతే కలకత్తా మురికి వాడలో ప్రారంభించిన సేవ ప్రపంచ వ్యాప్తి చెందిన సంస్థగా ఎదిగిందంటే అది ఆమెకు దేవుని యెడల వున్న అచంచల విశ్వాసమే.

పరిశుద్ధుడైన పౌలు 1కొరింథి. 13వ అధ్యాయంలో చెప్పినట్లు ప్రేమ అన్నిటికంటే గొప్పది. ప్రేమాస్వరూపియైన దేవుని స్వరూపమందు నిర్మించబడిన వారు ఆయన ప్రేమను అద్దమువలె ప్రతిఫలింపజేయువారి యెడల ఆయన ఆనందించును. తాను చూచిన తన సహోదరుని ప్రేమించని వాడు తాను చూడని దేవుని ప్రేమించలేడు (1యోహాను 4:20,21, 5:12). మన కొరకు ప్రేమ కొనబడింది. దానికి మూల్యం ప్రభువైన యేసు ద్వారా చెల్లించబడింది. అడిగిన వారికి అది దొరుకుతుంది. ఇతరుల అవసరమును, శ్రమలను గుర్తించే కన్నులను దేవుడు మనకిచ్చాడు. మేలు చేసే చేతులను ఇచ్చాడు. అన్నిటికంటే ప్రేమతో పొర్లిపొరే హృదయాన్ని మనకిచ్చాడు. మదర్ తెరీసా పరిచర్య అంతా ప్రేమతో కూడినది. ఆమె తీసుకున్న ప్రతి నిర్ణయమూ దేవునిపై ఆమెకున్న ప్రేమ వలననే. ఆమె ప్రతి పేదవారిని ప్రేమించేది. ఆమె దృష్టిలో పేదవారు దేవునిలో అంతర్భాగమే. ఎవరు ఏ తప్పుచేసినా ఎవరికీ తీర్పు తీర్చలేదు. క్షమాపణ, శాంతియుత ప్రేమాయుతమైన దారిలో నడిచిన జీవితం ఆమెది. ఆమె కల ప్రేమతో కూడిన కల, పరిశుద్ధమైన హృదయంతో ప్రేమ కొరకు జీవించినందున మదర్ తెరీసా గొప్ప సేవ చేసింది. పేదలకు సేవ చేయునప్పుడు సంతోషంతో, హృదయంలో ఆనందం విలసిల్లేటట్లు అనుభవం పొందేది. పేదలకు సేవ చేసే అవకాశాన్నిచ్చిన యేసుప్రభువుకు కృతజ్ఞతలు తెలియజేసేది. ఆమె జీవితము సేవామయమైన నిస్వార్థ జీవితం. ఏనాడూ ఎటువంటి ప్రతిఫలాన్ని కోరుకోకుండా, తాను చేసేదంతా శ్రమలనుభవించి యేసయ్యకే చేస్తున్నట్లు సంతోషించేది. కొన్ని లక్షల డబ్బు ఇచ్చినా చేయలేని సేవ, యేసు ప్రేమ కొరకై చేస్తున్నాను అనేది. సేవ చేయుట ద్వారా డబ్బునుగాని, ఖ్యాతినిగాని ఆశించలేదు. దేవుని చిత్తాను సారము పేదలకు సేవ చేసే భాగ్యం ఇవ్వబడిందని అందువల్ల తన జీవితం ఓ అందమైన ఆనందమయమైన జీవితమని చెప్పేది.

ప్రపంచమంతటా పేదరికం, ఆకలితో జీవిస్తూ అందు లోనే మరణిస్తున్న అసంఖ్యాకుల కోసం నిత్యం ఆమె జరిపిన కృషి ఎందరికో ఆమె అడుగుజాడల్లో నడిచేందుకు ప్రేరణ కలిగించింది. మదర్ తెరీసా ప్రతిరోజూ తొమ్మిది వేల మందికి వంట చేయించే వారు. ఏ రోజైనా వంట చేయలేదంటే తొమ్మిది వేలమంది తినలేదన్నమాటే. ఒకరోజు నూతన వధూవరుల జంట మదర్ తెరీసాకు పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చినప్పుడు ఎందుకు ఇస్తున్నారని అడిగితే, వాళ్ళేం చెప్పారంటే "రెండు రోజుల క్రితమే మా వివాహమయ్యింది. వివాహానికి ముందే మేము తీసుకున్న నిర్ణయమేమంటే వివాహ విందు లేకుండా, ఆ డబ్బుతో పేదవారికి భోజనం పెట్టాలని నిర్ణయించుకున్నాం" అని చెప్పారు. ఎందుకలా చేస్తున్నారని మదర్ అడిగితే వారి సమాధానం ఏమంటే "మేమిద్దరం ఒకరినొకరం ప్రేమించుకున్నాం కాబట్టి మా వివాహ జీవితాన్ని త్యాగపూరితమైన ఈ చర్య ద్వారా ప్రారంభించాలనుకున్నాం" అని చెప్పారంట. వారిద్దరూ ఉన్నతమైన హిందూ కులంలో పుట్టి ఈ పేదవారి గురించి ఆలోచించేంత అవసరంలేని వారు. ప్రభువు ప్రేమా మయుడు. యేసుప్రభువు ప్రేమ అందరిలో ఉండి వ్యాపిస్తుంది గదా అనుకున్నది మదర్ తెరీసా. **(సశేషం)**


**ఇంటర్నెట్‌లో 'పరిశుద్ధత' మాసపత్రిక కొరకు ఈ క్రింది వెబ్‌సైట్ సందర్శించండి**

Read Our Internet Edition @

**www.holinessmagazine.com**

సాక్ష్యము

# ఆచార్య ఆరార్కేమూర్తి

**శ్రీమతి ఆరార్కేగారి రక్షణ సాక్ష్యం.**

నా పేరు వరలక్ష్మి. మా పుట్టిల్లు గుంటూరు. నేను పుట్టింది నిష్టగల బ్రాహ్మణ కుటుంబం. నా 15ఏట ఆరార్కేమూర్తిగారితో నాకు వివాహము అయింది. వివాహం కాగానే వారితో కాపురానికి మహబూబ్‌నగర్ వెళ్ళాను. మావారు అక్కడ హైస్కూలులో పనిచేస్తూ, తీరిక సమయంలో మిషనరీలకు తెలుగు భాష నేర్పుతూ ఉండేవారు. నేను విగ్రహారాధనలో సతమతమయ్యే దానిని. వ్రతాలు, నోములు, ఉపవాసాలు, పూజ పునస్కారాలు మా అమ్మ నాకు చిన్నప్పటి నుంచి నేర్పింది. ఆయన నా భర్త కాబట్టి హైందవ స్త్రీగా నా ధర్మం నెరవేర్చుకొనేందుకు ప్రయత్నించాను. ప్రతిరోజు నానా దేవుళ్ళకు మొక్కుకునేదాన్ని. తెల్ల దొరల దగ్గరికి ఎక్కువగా వెళతారు. కొంపదీసి తమ మతంతో కలుపుకుంటారేమో అని, అలాంటిది జరగ కూడదని ముక్కోటిదేవతలకు మొక్కేదాన్ని. పండగలను పట్టుదలగా పాటించేదాన్ని, మూర్తిగారు ఏదో ఉదాసీనంగా ఉండటం నేను పసిగట్టాను. అంచేత నా మత నిష్ట ఇంకా ఉధృతమయింది. మేము నారాయణ పేటలో కాపురం పెట్టాం. నా దగ్గరికి ఆడపాదడపా బైబిలు విషయాలు మాట్లాడటానికి వారు వీరు వచ్చినా, నేను చోటు పెట్టేదాన్ని కాదు. విగ్రహారాధనలో నాకు తాత్కాలికమైన తృప్తి కలిగేది. మా అమ్మాయి విజయ ఎక్కువకాలం అమ్మమ్మ దగ్గరే పెరిగింది. తరువాత మాకు పృద్వీరాజు అనే కుమారుడు కలిగాడు. ఆ నాటి సంఘటన నేన్నెడూ మరువలేను. 1962 సంవత్సరం నవంబర్ నెల. మూర్తిగారు శంషాబాదులో మిషనెరీలకు తెలుగు నేర్పుతూ ఉండేవారు.

ఆ రోజు ఆదివారం. అది మిషన్ కాంపౌండు అందరు స్త్రీలు గుడికి వెళుతున్నారు. నేను కిటికీలోనించి చూశాను. అందరూ పిల్లలతో చర్చికి వెలుతున్నారు. నాకు ఒంట్లో సుస్తీగా ఉంది. జర్వం వచ్చినట్లుగా ఉంది. మూర్తిగారు ఊళ్ళోలేరు. నాకెందుకో గుడికి వెళ్ళాలని బుద్ధిపుట్టింది. వెంటనే సిద్ధమయ్యాను, పిల్లవాడిని చంకనేసుకుని గుడికి వెళ్ళాను. ఆ రోజున బోధకుడు జీవితం తరువాత విషయాన్ని గురించి, తీర్పును గురించి, మాట్లాడుతున్నారు. నాకు భయం వేసింది. యేసుక్రీస్తును తిరస్కరించటమంటే పరలోకాన్ని తిరస్కరించటమే అని, నరకానికి స్వాగతం పలకటమేనని ఆయన బోధించాడు.

ఆ ప్రబోధములోని ప్రతి మాట నన్నే ఉద్దేశించి నొక్కి వక్కాణించినట్లుయింది. మీటింగ్ అయిపోయాక, నా నవనాడులూ కుంగిపోయినట్లయింది. అందరూ వెళ్ళిపోయాక, నేను అక్కడే కూలబడ్డాను. ఎవరో ఒక స్త్రీ నాకు సాయంచేసి, ఇంటికి చేర్చింది. పడుకున్నాను, నిద్రపట్ట లేదు. అక్కడే క్రొత్తనిబంధన ఉంటే, అది తీసుకుని తెరిచాను **యోహాను 3:36** నా దృష్టిని ఆకర్షించింది. "కుమారుని యందు విశ్వాసముంచేవాడే నిత్యజీవం గలవాడు, కుమారుని విధేయుడు కానివాడు జీవము చూడడు. కాని దేవుని ఉగ్రత వాని మీద నిలిచి'" ఉంటుంది.

ఈ వచనం నా అంతరాత్మలో ఘోష రేకెత్తించింది. నేను ఆయనకు విధేయురాలిని కాలేదు. అంచేత నాకు జీవం లేదు. పైగా దేవుని ఉగ్రత రోజు రోజుకి నేను పేరబెట్టు కుంటున్నాను అనిపించింది. భయంతో నా గుండె వణికిపోయింది. "ప్రభువా! నన్ను క్షమించు, నేనిప్పుడే నిన్నే నా స్వకీయ రక్షకునిగా అంగీకరిస్తున్నాను" అని కన్నీటితో వేడుకున్నాను. మాట తప్పని దేవుడు నా హృదయంలోకి వచ్చాడు. ఆయనకు హృదయ ద్వారం తెరిచాను. ఆయన పిలుపు విన్నాను, ఆయన నన్ను క్షమించాడు. ఆయన తన హస్తంతో ఆ గత పాపాలను కడిగివేశాడు.

నా భర్త ఇంటికి రాగానే, ఆయనకు ఈ విషయం సవిస్తారంగా చెప్పాను. ఆయన సంతోషానికి హద్దులు లేవు. హైదరాబాదు బేతేలు సోదర సంఘంలో బాప్తిస్మం తీసుకున్నాను. తదాదిగా సేవలో నా భర్తతో సహకరిస్తూ అనేక స్థలాలకు వెళ్ళి సాక్ష్యమిచ్చాను. స్త్రీల మధ్య దేవుడు నన్ను తన సాధనంగా వాడుకున్నాడు. మాకు దేవుడు నలుగురు పిల్లలను అనుగ్రహించాడు. మా కుటుంబం గురించి ప్రార్థించండి. దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు, అయితే రక్షించబడిన మనలను ఇంకా ఎక్కువగా ప్రేమించి, ఇతరులను ఆయన పక్షాన ప్రేమించటానికి మనలను తన రాయబారులుగా ఈ లోకంలో ఉంచాడు. మా బంధువుల రక్షణ భారం మా మీద ఉంది. **(సమాప్తం)**

---

**8వ పేజీ తరువాయి....**

మోసగాడి అబద్ధం స్థిరమైన పునాది వేసింది. (2థెస్స 2:8-12). గడచిన దశాబ్ద కాలంలో పరిణామక్రమ సిద్ధాంతం అనేది అసాధ్యమైన సిద్ధాంతం అని సైన్సు స్పష్టంచేసినప్పటికి, విద్యావంతులు జీవశాస్త్ర జ్ఞానులు సైన్సు స్పష్టం చేసిన దానిని తృణీకరిస్తూ తమ ఆలోచన లలో ఈ సిద్ధాంతాన్ని గుడ్డిగా నమ్మి అనేకులను మోసం చేస్తున్నారు. తన సిద్ధాంతానికి ఏ తీవ్రమైన గుర్తింపు ఉండదని ఎందుకంటే ఈ సిద్ధాంత క్రమంలో ఇతర జీవరాశుల ఉనికి కనబడలేదని డార్విన్ తన నోటితోనే ఒప్పుకున్నాడు.

అయినప్పటికి డార్విన్ సిద్ధాంత వారసులకు మాత్రం ఇదో గుండెవంటి గొప్ప విద్యా సూత్రం. వారి నరనరాల్లో జీర్ణించుకుపోయింది. సృష్టిలోని ఆత్మీయ జీవాన్ని గుర్తించకుండా బాహ్య సంబంధమైన దృష్టిలోనికి ఇది మానవజాతిని నడిపించింది. బైబిల్ సిద్ధాంతం మొత్తాన్ని ఆత్మీయ విషయాలు సమీక్షిస్తాయి. దేవుడు ఆత్మ కనుక ఆయన బాహ్య సంబంధ విషయాలతో కాకుండా ఆత్మ తోను, సత్యముతోను ఆరాధించాలని కోరుకుంటున్నాడు. కాని హేతువాదులు దేవుని నమ్మరు. అధికులు లౌకికవాదులు, దేవుని భయం కలిగిన జనాంగం అని తలచే ఇశ్రాయేలీయులలో 90శాతం సైతం లౌకిక వాదులతో, హేతువాదులతో నింపబడింది. వారు వారి దేశంలో శాంతి కోరుకుంటు తమ హక్కైన భూమి వదులు కుంటున్నారు. అందువలన విద్యాలయాలు బాహ్య సంబంధమైనదిగా మారిపోయాయి.

విశ్వంలో ఇతర జీవుల ఉనికి ఋజువు పరచినట్ల యితే మనవలెనె వారును జీవించువారని మనం అంగీకరిస్తాము. గ్రహాంతర జీవులు అనేది సాతాను రచించిన రచన. దీనితో మనుష్యులను సులువుగా మోసం చేస్తూ గ్రహాంతర జీవులకు దగ్గర చేస్తాడు. వీరు ఈ గ్రహాంతర జీవులు తమవంటి వారే అని నమ్ముతారు. కాని నిజానికి ఇది అబద్ధం. గ్రహాంతర జీవులు అంటే మన భూమిపైకి వస్తున్న దురాత్మల సమూహమే.

## -: పాఠకులకు గమనిక :-

**ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్ సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవత్సరం పాటు ఉచితంగా పత్రిక పొందుతున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగు తుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసు కోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృద యంతో అర్థం చేసుకొని వెంటనే సంవ త్సర చందా పంపగలరు. -ఎడిటర్**

చిన్నపిల్లల పేజి

# బైబిలు కథలు - మోషే

పిల్లలూ బాగున్నారా? సెలవులు అన్నీ ముగించుకొని మళ్ళీ స్కూల్‌కి వెళ్తున్నారా? ఇంకా రెండు నెలల్లో ఎగ్జామ్స్ వస్తున్నాయి కదా! మరి బాగా చదువుకుంటున్నారా? మీరు ఎంత బిజీగా ఉన్నా, బైబిలు చదువుకోవడం, ప్రార్థన చేసుకోవడం మర్చిపోవద్దు. యెహోవాయందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానమునకు, తెలివికి మూలము అని సామెతలు గ్రంథములో ఉంది. సరే, మరి మనం కథలోకి వెళ్దాము.

మోషే ఫరో కొరకు ప్రార్థించగా ఈగల గుంపులు ఐగుప్తు దేశమును విడిచి పోయెను కానీ ఫరో తన హృదయమును ఇంకా కఠినము చేసుకొని దేవుని ప్రజలను పంపలేదు. అప్పుడు మోషే దేవుడు చెప్పినట్లు ఫరో దగ్గరకు వెళ్ళి దేవుని ప్రజలను పంపలేదు గనుక రేపు పొలములో ఉన్న పశువుల మీదకు తెగులు వస్తుంది అయితే మా దేవుడే నిజమైన దేవుడని తెలిసేలా ఇశ్రాయేలీయుల పశువులకు ఏ హాని జరుగదు అని చెప్పాడు. మోషే చెప్పినట్లే ఐగుప్తీయుల పశువులన్ని చచ్చాయి అయితే ఇశ్రాయేలీయుల పశువులలో ఏ ఒక్క దానికి కూడ హాని జరుగలేదు. అయినప్పటికి ఫరో తన నిర్ణయం మార్చుకోలేదు. అప్పుడు మోషే ఫరో ఎదుట ఆవపుబుగ్గి తీసుకొని ఆకాశమువైపు చల్లాడు. ఆ ఆవపుబుగ్గి ఎవరెవరి మీద పడిందో వారందరు పొక్కులు, దద్దుర్లుతో బాధపడ్డారు. మనుష్యులే కాదు జంతువులు కూడా. అయినప్పటికి ఫరో తన ఇశ్రాయేలీయుల విషయంలో తన నిర్ణయం మార్చుకోలేదు. అప్పుడు దేవుడు మోషేతో చెప్పినట్టు మోషే ఆకాశము వైపు తన చెయ్యి ఎత్తగా ఆకాశము నుండి ఎన్నడు ఎరుగని భయంకరమైన వడగండ్లు, పిడుగులు పడ్డాయి. ఐగుప్తు దేశములో బయట వున్నదంతా నాశనమైంది. మోషే మరల ఆకాశమువైపు తన చేతులెత్తగా వడగండ్లు, పిడుగులు ఆగిపోవడం చూసి ఇంకా తన ఆలోచనను దృఢపరుచుకొనెను. అందుకు మోషే ఫరోతో నీవు మా జనులను పంపనందుకు మా దేవుడు మీ పొలంల్లోకి మిడతలను రప్పిస్తాడు అని చెప్పాడు. దాంతో ఫరో సేవకులు ఫరోతో ఎన్నాళ్ళు మనకీ కష్టాలు, ఇశ్రాయేలీయులను పంపివేయమని సలహా ఇవ్వగా ఫరో మోషే అహరోనులను పిలిపించి మీ దేవున్ని సేవించుటకు ఎవరెవరు వెళ్తారు అని అడగగా మోషే ఇశ్రాయేలీయులందరు వారి వారి పిల్లలు, పశువులతో సహ వెళ్తాము అని చెప్పెను, అప్పుడు ఫరో మీరు చెడ్డ ఆలోచన గలవారు, మీ పిల్లలను మిమ్మల్ని ఎలా పంపిస్తాను? నా కళ్ళముందు నుండి వెళ్ళిపోండి అని కోప్పడ్డాడు. అప్పుడు దేవుడు మిడతలను ఐగుప్తు పొలంలోనికి పంపగా అవి మిగిలివున్న కొద్ది పంటను నాశనం చేసాయి. అయితే మరల ఫరో బ్రతిమాలగా మోషే దేవునికి మొరపెట్టగా దేవుడు మిడతలను ఆ దేశమంతటి నుండి తీసివేసెను. అయినా ఫరో తన నిర్ణయం మార్చుకోలేదు. అప్పుడు దేవుడు మోషేతో ఆకాశము వైపు తన చెయ్యి ఎత్తమనగా మోషే చెయ్యి ఎత్తగా ఐగుప్తుదేశమంతా చిమ్మచీకటి కమ్మెను. మూడు రోజులు ఐగుప్తుదేశము చీకటిలో ఉండెను కానీ ఇశ్రాయేలీయుల ఇళ్ళల్లో వెలుగు ఉండెను. అప్పుడు ఫరో మోషేతో మీ దేవున్ని ఆరాధించు



టకు మీ పిల్లలు పెద్దలు అందరు పోవచ్చు కానీ మీ పశువులమందలు మాత్రం పోనివ్వను అవి ఇక్కడే ఉంచాలి అన్నాడు అందుకు మోషే మేము మా దేవునికి బలి అర్పించాలి కాబట్టి ఒక్క పశువును కూడ ఐగుప్తులో వదలము అని అన్నాడు. ఈ మాటలు వినగానే ఫరో కోపంతో ఇక ఎప్పుడు నన్ను కలవడానికి రావద్దు, ఒకవేళ వస్తే ఖచ్చితంగా నిన్ను చంపేస్తాను అన్నాడు. మోషే అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

దేవుడు మోషేతో ఇశ్రాయేలీయులందర్ని పంపించేలా ఐగుప్తీయుల ఇళ్ళలో మొదటి సంతానం అంటే సింహాసనం మీద ఉన్న ఫరో తొలిపిల్ల మొదలుకొని తిరుగలివిసిరెదాని తొలిపిల్ల వరకు అందరు చనిపోతారు అప్పుడు ఐగుప్తు జనులు మిమ్మల్ని పోనిస్తారు అని చెప్పాడు. మోషే దేవుడు చెప్పినదంతా ఫరోతో చెప్తాడు. అయినా ఫరో హృదయం కఠినపరుచుకొని మోషే మాట వినలేదు. దేవుడు మోషేతో ఇశ్రాయేలీయులందరిని ఐగుప్తీయుల నుండి వెండి, బంగారు నగలను తీసుకొనమని చెప్తాడు. అంతేకాక దేవుడు ఇశ్రాయేలీయుల ప్రధమ సంతానముకు ఏ హాని చేయకుండు లాగున ప్రతి ఇంటివారు ఆ నెల పదవ రోజున నిర్దోషమైన ఒక మేకపిల్లను కాని ఒక గొఱ్ఱెపిల్లను కాని తీసుకొని పదునాల్గవ రోజు వరకు తమ దగ్గరే ఉంచుకొని ఆరోజు సాయంకాలమున దానిని చంపి దాని రక్తములో కొంచెం తీసి ఇంటి ద్వారబంధపు నిలువుకమ్మీల మీద చల్లాలి మరియు ఆ రాత్రే కాల్చబడిన ఆ మాంసమును పొంగని రొట్టెలతో తినాలి. మరునాటి ఉదయం వరకు ఏది మిగల్చ కూడదు. మిగిలిన ఆహారాన్ని అగ్నితో కాల్చివేయాలి. దానిని తినేటప్పుడు చెప్పులు వేసుకొని త్వరపడుచు తినాలి. ఇది యెహోవాకు పస్కాబలి. ద్వారబందుల మీద రక్తము చూసి మరణము మీ ఇళ్ళను దాటిపోతుంది. కాబట్టి కఠినమైన ఐగుప్తు దాస్యములో నుండి గొప్ప మహత్కార్యములతో మిమ్ములను విడిపించిన దేవున్ని, విడుదల పొందిన ఈ రోజును తరతరములు జ్ఞాపకము చేసుకుంటూ ఈ పస్కాబలిని ఆచరించాలి అని చెప్పాడు. ఇశ్రాయేలీయులందరూ దేవుడు ఆజ్ఞాపించినట్టు చేసారు. పస్కా బలి ఆచరించిన ఆ రాత్రే ఐగుప్తీయుల తొలి సంతానము అనగా ఫరో మొదలుకొని ఫరో సేవకుల మరియు పశువుల తొలిపిల్లలు కూడ చనిపోయెను. ఆ రాత్రి ఐగుప్తులో మహా ఘోష పుట్టింది. అప్పుడు ఫరో మోషే అహరోనులను పిలిపించి మీరు మీ దేవున్ని సేవించుటకు వెళ్ళండి అని చెప్పాడు. అప్పుడు ఇశ్రాయేలీయులు ఐగుప్తీయులను అడిగి బంగారు, వెండి నగలను తీసుకొని రామసేసు నుండి సుక్కోతుకు ప్రయాణమయ్యారు. వారు పిల్లలు గాక ఆరు లక్షల కాల్బలము. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉన్న కాలం 430 సంవత్సరములు. మోషే ఇశ్రాయేలీయులు ఐగుప్తునకు రావడానికి కారణమైన యోసేపు ఎముకలను తీసుకొని బయలుదేరారు. అన్ని సంవత్సరములుగా కఠిన దాస్యములో ఉన్న ఇశ్రాయేలీయులు ఆ రోజు విడుదల పొందారు. దేవుడు వారికి పాలు, తేనెలు ప్రవహించు కనాను దేశాన్ని స్వాస్థ్యముగా ఇస్తానని వాగ్దానము చేశాడు. అయితే దేవుడు ఇశ్రాయేలీయులను ఎఱ్ఱసముద్రపు అరణ్య మార్గమున నడిపించాడు. కాబట్టి వారు సుక్కోతు నుండి ప్రయాణమై ఏతామునకు వచ్చారు. వారు పగలు రాత్రి ప్రయాణము చేయులాగున దేవుడు పగలు మేఘస్తంభంలోను, రాత్రి అగ్నిస్తంభంలోను ఉండి వారికి ముందుగా నడిచాడు. మిగతా కథ వచ్చే సంచికలో తెలుసుకుందాం!


**చందాదారులకు**
**జన్మదిన ప్రకటనలు ఉచితం**

**మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని Whatsapp ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.**

# బైబిల్‌లోని పేర్లు - అప్పుడు ఇప్పుడు

| అప్పుడు | ఇప్పుడు | అప్పుడు | ఇప్పుడు |
|---|---|---|---|
| ఐగుప్తు | ఈజిప్టు | గెరాసేను | జరషా |
| యొర్దాను | జోర్దాను | గోజాను | టెల్ హలాఫ్ |
| ఊరు | దక్షిణ ఇరాక్ | హరోషెతు | ఎల్ హవట్ |
| తార్సు | తూర్పు టర్కీ | ఎరెకు | ఇరాక్ |
| దమస్కు | సిరియా | దదాను | అల్‌వులా |
| అలెక్సంద్రియ | దక్షిణ టర్కీ | కూతా | టెల్ ఇబ్రహీమ్ |
| తిర్సా | ఇటలీ | షూషను | షూషు |
| తుబాలు | టర్కీ | బేతర్బేలు | ఇరబిడ్ |
| రోషు | రష్యా | బొస్రా | బొసిరియా |
| మెషెకు | మాస్కో | అద్రముత్తియ | బ్రుహనీయ |
| ఫీనిక్స్ | లెబనాను | అంతియొకయ | అంటాక్యా |
| కుప్ర | సైప్రస్ | అంతిపత్రి | రోష్ |
| తర్షీషు | గ్రేట్ బ్రిటన్ | అస్సు | బహరంకేలీ |
| తోగర్మా | అమెరికా | బబులోను, కల్దీయ | దక్షిణఇరాక్ |
| పూతు | లిబియా | యూప్రటీసు, టైగ్రిసు | ఉత్తరఇరాక్ |
| తూరు, సీదోను | లెబనాను | పారశీక, పర్షియా | ఇరాన్ |
| సీనీయులు | చైనా | ఎదోము | సౌదీఅరేబియా |
| తోగర్మ | ఆర్మేనియా | ఏలీము | వాడిగెహరాండిల్ |
| షేబ | యెమన్ | హారాను | తూర్పు సిరియా |
| కపెర్నహూము | టెల్‌హూం | ఎగ్బతానా | హమదాన్(ఇరాక్) |
| మిలేతు | మాల్టా | కూషు | ఐతియోపీయ |
| తేమా | ఒయాసిస్సు | | సోమాలియా |
| సిద్దీము | అరేబియా | | సుడాన్ (టర్కీ) |
| సారెపతు | సారాఫండ్ | అరేబియా | బెహ్రాన్, సౌదీ |
| స్ముర్న | ఇజ్మీర్ | | కతార్, ఇరాక్ |
| కెంక్రేయ | కెచిరిస్ | | జోర్డాన్ |
| కౌద | గవడస్ | | |

**13వ పేజీ తరువాయి....**

తాడుతో కట్టి మధ్యలో వ్రేలాడదీసి బెల్టుతో కొట్టనారంభించారు. గ్యాంగ్‌లోకి రాకుండా ఎందుకు మానుకున్నావు, గ్యాంగ్‌లీడర్ అన్నదొర నిన్ను చంపమన్నాడు అని కొట్టారు. అలా మూడు రోజులు కొట్టారు. గ్యాంగ్‌లో ఉన్నప్పుడు నేనెవరిని కొట్టానో వారు కక్ష తీర్చుకుంటూ కొట్టారు. నేను యేసుప్రభువును నమ్ముకున్నాను నన్ను వదలండి అన్నాను. మూడవ రోజు వారు నా ముక్కుల్లో, కళ్ళలో కారంపెట్టి నా ముఖం మీద పాస్ పోశారు. రేపు వచ్చి వీడ్ని ముక్కలు ముక్కలుగా నరుకుదాం అని వెళ్ళిపోయారు. నేను యేసుప్రభువా? యేసుప్రభువా? అని అరుస్తూనే ఉన్నాను. అప్పుడు గొప్ప వెలుగు కలిగింది. నా కళ్ళలో, ముక్కులలోని కారం పోయింది. ఆ వెలుగు చిన్నచిన్నగా తగ్గిపోయి చిటికెన వ్రేలంత అయింది. దాంతో నేను నా కట్లు కాల్చి విప్పుకున్నాను. అక్కడ ఒక టేబుల్ ఉంది. దాని మీదకు ఎక్కి తలతో తాటాకు కప్పులో సందుచేసి పైకి ఎక్కి అక్కడ నుండి క్రిందికి దొర్లిపోతూ పడ్డాను. నా శరీరమంతా గీచుకొని పోయి రక్తసిక్తమయింది. నా శరీరమంతా పాస్, లెట్రిన్ వాసన. అక్కడ ఒక మురికిగుంట ఉంటే అక్కడ కడుక్కోవడం మాత్రం నాకు గుర్తుంది.


తర్వాత బస్టాండ్‌కి ఎలా వచ్చానో తెలియదు. సరిగ్గా రాత్రి పదకొండున్నర అయింది. లాస్ట్ బస్ ఫిలింనగర్ లాస్ట్‌బస్ ఎక్కాను. కండక్టర్‌కి అంతా చెప్పాను. ఆయన ఆటో మాట్లాడి మా యింటికి పంపించాడు. ఇంటి దగ్గరు నాకు సేవ చేయటం ఇష్టం లేక ఎక్కడికైనా పారిపోయానని అనుకొంటున్నారు. నా శరీరం మీద గాయాలు చూచి అందరూ ప్రార్థించి నూనె రాశారు. అక్కడే ఉంటే నాకు అపాయమని నన్ను నెల్లూరు పంపించారు. దగదర్తి దగ్గర ఇమ్మానియేలు ప్రార్థన మందిరంలో ఒక సంవత్సరం పరిచర్య చేశాను తర్వాత నెల్లూరులో యేసన్న సభలకు వచ్చాను. యేసన్నగారు హోసన్న మినిస్ట్రీస్‌లో బైబిల్ ట్రైనింగ్ ఇచ్చారు. తొమ్మిది సంవత్సరాలు అక్కడే ఉన్నాను. తర్వాత నాయుడుపేట మన్నారు పోలూరులో సేవ ప్రారంభించాను. నెల్లూరులో నిత్యజీవ పరిచర్యలో బైబిలు ట్రైనింగ్ చేశాను. మన్నార్‌పోలూరు వాస్తవ్యులు పంట్రంగం (నాగయ్య) కృపాశేఖర్ విజయమ్మగారి రెండవ కుమార్తె భారతితో 2008 డిసెంబర్ 10న నాయుడుపేట తుమ్మూరు లూథరన్ చర్చిలో బిషప్ ప్రసాదరావుగారిచే నా వివాహము జరిగింది. మన్నారు పోలూరులో నివశించే ఆనందం దేవ కుమార్‌గారు అగ్రికల్చర్ మార్కెటింగ్‌లో సూపరింటెండెంటుగా రిటైరై ఆయన సతీమణి విజయకుమారిగారితో కలిసి ప్రభువు సేవలో గొప్ప సహకారిగా ఉన్నారు. వారు నన్ను బహుగా ఆదరించారు. ఈ సాక్ష్యము నిమిత్తము ప్రభువు నామమునకు మహిమ కలుగును గాక! ఆమెన్.

## పాఠకుల పేజి

'పరిశుద్ధత' పత్రికలో **'పాఠకుల పేజీ'** అనే శీర్షిక ప్రారంభించుచున్నాము. ఈ పేజీ పూర్తిగా పాఠకులకు కేటాయించబడినది. ఈ పేజీలో మీ కుటుంబ సభ్యుల యొక్క పుట్టినరోజు, పెళ్ళిరోజు వేడుకలకు సంబం ధించి వారికి పత్రికా ముఖంగా శుభాకాంక్షలు తెలియ జేయవచ్చును. మీ కుటుంబంలోని యువతీ యువకుల వివాహ సంబంధ సమాచారం అలాగే సువార్త సభల సమాచారం, పదవీ విరమణ సమాచారం, జ్ఞాపకార్థ కూడికల సమాచారం కూడా పంపవచ్చు. పత్రిక గురించి మీరు వ్రాసే ఉత్తరాలు కూడా ఈ శీర్షికలో ప్రచురించ బడతాయి. అయితే ఈ అవకాశం ఉపయో గించదలుచు కునే వారు చందాదారులై ఉండాలి. పత్రికకు కట్టిన చందా మొత్తాన్నిబట్టి వారికి స్థలం కేటాయించబడు తుంది. సంవత్సర చందాదారులకి పేజీలో 1/4, రూ. 500 కట్టిన వారికి 1/2 పేజీ, రూ. 1000 కట్టిన వారికి ఫుల్ పేజీ కేటాయించబడును. రూ. 2000 కట్టిన వారికి టైటిల్ (కలర్) లోపలి పేజీలో 1/2 పేజి. రూ.5000 కట్టిన వారికి టైటిల్ లోపలి ఫుల్ పేజీ కేటాయించ బడును. ఈ అవకాశం సంవత్సరంలో ఒక్కసారి మాత్రమే ఉచితంగా ఇవ్వబడు తుంది. ప్రతినెలా 5వ తేదీ తర్వాత తేదీలలోని సంధర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే మీ ఫోటోని **Whatsapp** ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి.

## ఈ నెల ప్రశ్న - ఫిబ్రవరి-2018

**గిత్తీయుడైన గొల్యాతు సహోదరుని పేరు ఏమిటి?**
(1దినవృత్తాంతములు)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేది లోపు **ఈనెల ప్రశ్న (ఫిబ్రవరి) జవాబు:** అని టైపు చేసి మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో 9440217726 నంబరుకి **SMS** ద్వారా పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/– లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**జనవరి నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : గత్హెపెరు (2రాజులు 14:25)

1) శ్రీమతి ఎస్తేర్ రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా
2) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
3) శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా
4) శ్రీ టి. చిన్నా, గొల్లపాలెం, మల్కీపురం (మం), తూ.గో.జిల్లా
5) యం. శ్రీకర్‌కుమార్, జుజ్జూరు, కృష్ణాజిల్లా
6) శ్రీమతి సి.హెచ్. సుభాషిణి, గుడివాడ, కృష్ణా జిల్లా
7) శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు జిల్లా
8) శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్, అనంతపూరం జిల్లా
9) కె.లక్ష్మీప్రియ, ఒంగోలు, ప్రకాశం జిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీమతి సి.హెచ్. సుభాషిణి, గుడివాడ, కృష్ణా జిల్లా**

**బైబిల్ క్విజ్-36 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **శ్రీమతి కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **శ్రీ యం. అనిల్ కుమార్,** కొత్తగూడెం, భద్రాచలం
3) **శ్రీ టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం),తూ.గో.జిల్లా
4) **శ్రీమతి ఎస్తేర్ రాణి,** గోగులమూడి, గుంటూరు జిల్లా
5) **శ్రీ యం.శ్రీకర్‌కుమార్,** జుజ్జూరు, వీరులపాడు(మం),కృష్ణాజిల్లా
6) **శ్రీమతి కె. వాణికుమారి,** చీరాల, ప్రకాశంజిల్లా
7) **శ్రీ పి. బుల్లిరెడ్డి,** పెద్దాపురం, తూ.గో.జిల్లా
8) **శ్రీమతి కె. వీరమ్మ,** గోగులమూడి, గుంటూరు జిల్లా
9) **శ్రీమతి గ్రేస్‌మంజుల,** బెంగుళూరు
10) **శ్రీ సి. లాజరస్,** కొయ్యలగూడెం, ప.గో.జిల్లా
11) **శ్రీమతి జి. సుభాషిణి,** గుడివాడ, కృష్ణా జిల్లా
12) **శ్రీ పి. దేవదానం,** దోర్నాల, ప్రకాశం జిల్లా
13) **శ్రీమతి కె. ప్రేమారూత్,** గుంటూరు జిల్లా
14) **శ్రీమతి ఆర్. జయమ్మలాబాను,** గుంతకల్లు, అనంతపురంజిల్లా
15) **శ్రీమతి కె. మేరి బ్యూలా,** చింతలపూడి, తూ.గో జిల్లా
16) **శ్రీ కె. కిషోర్‌బాబు,** మార్కాపురం, ప్రకాశం జిల్లా
17) **శ్రీమతి. గ్రేస్ మంజుల,** బెంగళూర్.
18) **శ్రీమతి ఆర్.అనూరాధ,** రాయచోటి, కడప జిల్లా
19) **శ్రీ యం. రాజశేఖర్,** రాయచోటి, కడప జిల్లా
20) **శ్రీమతి వి. అన్నామణి,** గుంటూరు.
21) **శ్రీ పి. వినోద్‌కుమార్,** తాడిపూడి, తూ.గో జిల్లా
22) **శ్రీమతి రమ్యశ్రీ,** పి.బి.దేవం, తూ.గో జిల్లా
23) **శ్రీ లూకారాజు,** బేస్తవారిపేట, ప్రకాశం జిల్లా
24) **పి. స్పందన,** ఉప్పల్, హైదరాబాదు

## బైబిల్ క్విజ్ - 36 జవాబులు

**1.**దావీదుతో (కీర్తనలు.132:12) **2.**సహోదరులు (133:1) **3.**సీయోనులోనుండి(134:3)**4.**యాకోబును(135:4) **5.** ఐగుప్తు దేశపు(136:10) **6.** ఎదోము జనులు(137:7)**7.**దీనులను (138:6) **8.**భక్తిహీనులను (139:19) **9.** కొండెములాడువారు (140:11) **10.**పెదవులద్వారము(141:3)**11.** నీతిమంతులు (142:7)**12.** 143:10 **13.**వట్టి ఊపిరి(144:4)**14.** యెహోవా(145:49) **15.**నీతిమంతులను(146:8) **16.**యాకోబునకు(147:19) **17.**భూమ్యాకాశములకు (148:13) **18.** రక్షణతో (149:4) **19.** గంభీరధ్వని గల (150:5) **20.** దేవుని (1:32)



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 37

సామెతలు 2 నుండి 21 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. ఎవరు దేశమందు నివసించుదురు? (సామెతలు 2అ)
2. ఎవరు ఘనతను స్వతంత్రించుకుందురు? (3అ)
3. ఎవరి మార్గము గాఢాంధాకారమయము? (4అ)
4. యెహోవా ఎవరి మార్గములను యెరుగును? (5అ)
5. కేవలము బుద్ధిశూన్యుడు ఎవరు? (6అ)
6. దేని యొద్దకు పక్షి త్వరపడును? (7అ)
7. జ్ఞానము దేనికన్నా శ్రేష్ఠమైనది? (8అ)
8. వివేచనకు ఆధారము ఏది? (9అ)
9. ఎవరి కష్టార్జితము జీవదాయము? (10అ)
10. దేనిని నమ్ముకొనువాడు పాడైపోవును? (11అ)
11. నీతి మార్గమందు ఏమి కలదు? (12అ)
12. ఏమి లక్ష్యపెట్టువాడు ఘనతనొందును? (13అ)
13. మహా వివేకి ఎవరు? (14అ)
14. యెహోవా ఎవరికి దూరస్థుడు? (15అ)
15. దేవోక్తి పలుకుట ఎవరి వశము? (16అ)
16. ఎవరు తెలివి గలవాడు? (17అ)
17. జీవమరణములు దేని వశము? (18అ)
18. ఎవరి యొక్క తీర్మానము స్థిరము?(19అ)
19. ఉద్దేశములు దేని చేత స్థిరపరచబడును? (20అ)
20. ఎవరు అర్పించు బలులు హేయములు? (21అ)

**గమనిక :–** మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **" బైబిల్ క్విజ్ -37"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్ బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**

**"నా స్నేహితుడు" (అబ్రాహాము జీవిత చరిత్ర)**

**అను పుస్తకము (రూ. 70/-)**

**లక్కిడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

### సీరియల్ నంబరు

మరియు మీ

### ఫోన్ (మొబైల్) నంబరు

తప్పని సరిగా వ్రాయాలి. లేనిచో జవాబులు అంగీకరించబడవు.

లక్కిడిప్ ద్వారా **"జప్పత్పనేహు, ఆసెనతు"** అను పుస్తకములు బహుమతిగా పొందిన వారు :

**శ్రీమతి కె.సుభద్ర,** కస్తూరిభాపేట, విజయవాడ

## చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూథియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| పేరు తెలీదు (బ్యాంక్ అకౌంట్ ద్వారా అక్టో.12వ తేది) | రూ. 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం (సెప్టెంబర్-17) | రూ. 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| శ్రీ బాలాజీరావు సింథియా, వైజాగ్ | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కిపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నంజిల్లా | రూ. 200 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జద్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా | రూ. 100 |

**జనవరి నెలలో చందాకట్టిన వారు**

| | |
|---|---|
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి | రూ. 200 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్‌ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**